# లోక్‌సభలో గందరగోళం

## లోక్‌సభలో స్మోక్‌క్యాన్లతో ఆగంతకుల దాడి



- 2001లో పార్లమెంటుపై దాడి జరిగిన రోజే మళ్లీ ఘటన
- సమగ్ర దర్యాప్తు చేయిస్తాం: స్పీకర్
- లోక్‌సభలో దుండగులు ఉపయోగించిన స్మోక్‌క్యాన్లతో వ్యాపించిన పొగ
- లోక్‌సభలో సభ్యుల బల్లలపైనుంచి
- దూకుతూ వెళ్తున్న ఆగంతకుడు (వృత్తంలో)
- సందర్శకుల గ్యాలరీ నుంచి సభలోకి దూకిన ఇద్దరు
- 'నిరంకుశత్వం నశించాలి' అంటూ నినాదాలు
- స్మోక్‌క్యాన్లను తెరవడంతో పసుపు రంగు పొగ వ్యాప్తి
- హఠాత్పరిణామంతో దిగ్భ్రాంతికి గురైన సభ్యులు
- దుండగులను పట్టుకొని చితకబాదిన కొందరు
- పోలీసులకు అప్పగించిన ఎంపీలు, భద్రతా సిబ్బంది
- బయట స్మోక్‌క్యాన్లతో మరో ఇద్దరి 'నిరసన'
- ఇదంతా రికార్డు చేస్తున్న మరో ఇద్దరి అరెస్టు

**యదార్థవాది, న్యూఢిల్లీ, 13 డిసెంబర్ :** మోదీ ప్రభుత్వం అట్టహాసంగా నిర్మించిన కొత్త పార్లమెంటు భవనం భద్రతను ప్రశ్నార్థకం చేసే సంచలన ఘటన బుధవారం చోటుచేసుకుంది. లోక్‌సభలో జీరో అవర్ నడుస్తుండగా మధ్యాహ్నం ఒంటి గంటకు ఇద్దరు యువకులు సందర్శకుల గ్యాలరీ నుంచి హఠాత్తుగా సభలోకి దూకారు. నినాదాలిస్తూ.. తమ వెంట తెచ్చుకున్న స్మోక్ క్యాన్లను (పొగను వెలువరించే డబ్బాలు) తెరిచారు. వాటిలోంచి పసుపు పచ్చని పొగ సభ లోపల వ్యాపించింది. హఠాత్తుగా జరిగిన ఈ ఘటనతో ఎంపీలందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. తేరుకున్న కొందరు ఎంపీలు, భద్రతాసిబ్బంది ఆగంతకులను పట్టుకొని చితకబాది పోలీసులకు అప్పగించారు. ఇదే సమయంలో పార్లమెంటు బయట ట్రాన్స్‌పోర్ట్ భవన్ వద్ద మరో ఇద్దరు వ్యక్తులు (వారిలో ఒకరు మహిళ) ఇటువంటి పనికే పాల్పడ్డారు. 'దేశంలో నిరంకుశత్వం నశించాలి', 'జైం భీం.. జై భారత్', 'భారత్ మాతా కీ జై' అని నినాదాలిస్తూ తమ వద్ద ఉన్న క్యాన్‌లను తెరిచి, పసుపు రంగు పొగను విడుదల చేశారు. వారిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. లోక్‌సభలో కలకలం సృష్టించిన ఇద్దరిలో ఒక వ్యక్తి పేరు సాగర్ శర్మ అని, అతడు లక్నోకు చెందినవాడని, మరో వ్యక్తి మనోరంజన్ కర్ణాటకలోని మైసూర్ నుంచి వచ్చాడని తేలింది. ఇక.. పార్లమెంటు ఆవరణలో గందరగోళం సృష్టించిన వారిలో ఒకరిని హర్యానాలోని హిస్సార్‌కు చెందిన 42 ఏళ్ల వయసున్న మహిళ నీలమ్ దేవిగా, మరొకరిని

మిగతా 3లో

# మెట్రో రూటు మార్పు ఫార్మాసిటీ తరలింపు



- ప్రస్తుత ఫార్మాసిటీ స్థలం, ఔటర్ చుట్టూ మెగా టౌన్‌షిప్‌లు
- వాటికి కనెక్టివిటీ ఉండేలా మెట్రోరైలు
- నగరానికి దూరంగా ఫార్మాసిటీ
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు
- రాయదుర్గం- ఎయిర్ పోర్టు మెట్రో టెండర్‌ను పక్కన పెట్టండి
- పాతబస్తీ, ఎల్‌బీనగర్ నుంచి ఏర్పాటు
- వెంటనే ప్రణాళికలు రూపొందించండి
- మూసీ వెంట మెట్రో రైల్
- నాగోల్ నుంచి గండిపేట వరకు
- ఎల్‌అండ్‌టీ ప్రయోజనాలపై పరిశీలన
- మెట్రో విస్తరణపై సమీక్షలో సీఎం

**యదార్థవాది, హైదరాబాద్, 13 డిసెంబర్ :** రాజధాని నగరం, పరిసర ప్రాంతాల అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపే రెండు కీలక నిర్ణయాలను సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో రైల్ ఏర్పాటు మార్గాన్ని మార్చడం ఇందులో ఒకటైతే.. గత ప్రభుత్వం తలపెట్టిన ఫార్మాసిటీని నగరానికి దూరంగా తరలించాలని నిర్ణయించడం మరొకటి. అంతేకాకుండా.. ఫార్మాసిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించిన ప్రాంతంలో మెగా టౌన్‌షిప నిర్మించాలని, దాంతోపాటు ఓఆర్ఆర్ చుట్టూ కూడా శాటిలైట్ టౌన్‌షిపలు నిర్మించాలని, వాటికి మెట్రో రైల్ కనెక్టివిటీ కల్పించాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు, విస్తరణ ప్రణాళికలు, ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టుపై సీఎం రేవంత్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయదుర్గం- శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు రెండో దశలో ప్రతిపాదించిన మెట్రో మార్గం ప్రతిపాదన, టెండర్‌ను పక్కన (హోల్డ్‌లో) పెట్టాలని ఆదేశించారు. ఎంజీబీఎస్- ఫలక్‌నుమా, ఎల్‌బీనగర్ వయా చాంద్రాయణగుట్ట మీదుగా ఎయిర్‌పోర్టు వరకు ప్రత్యామ్నాయ మెట్రో కారిడార్ నిర్మాణానికి ప్రణాళికలు వెంటనే రూపొందించాలన్నారు. పరిమిత అభివృద్ధికి ఆస్కారమున్న జీవో- 111 పరిధిలో, ఇప్పటికే మెరుగైన రహదారుల వ్యవస్థ ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు వెంట

మిగతా 3లో

## సొంత పన్నుల్లో తెలంగాణ అగ్రపథం




## బీఆర్ఎస్ అధినేతకు ప్రముఖుల పరామర్శ

యశోదలో కేసీఆర్‌ను కలిసిన గుత్తా, తుమ్మల, హీరో నాగార్జున



**యదార్థవాది, హైదరాబాద్, 13 డిసెంబర్ :** దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను బుధవారం కూడా పలువురు ప్రముఖులు పరామర్శించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, శాంతాబయోటిక్ అధినేత వరప్రసాద్‌రెడ్డి, సినీనటుడు అక్కినేని నాగార్జున, మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, వీ శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, ప్రకాశ్‌గౌడ్, కాలేరు యాదయ్య, మాజీ ఎంపీ బీ వినోద్‌కుమార్ ఆయన సతీమణి డాక్టర్ మమత, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, బాల్క సుమన్, మహేశ్‌గౌడ్, నన్నపునేని నరేందర్, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఒంటేరు ప్రతాప్‌రెడ్డి, దేవీప్రసాద్, దాసోజు శ్రవణ్, గట్టు రామచందర్‌రావు తదితరులు కేసీఆర్‌ను పరామర్శించారు. తనను చూసేందుకు దవాఖానకు ఎవరూ రాకూడదని, తనతోపాటు వందలాది మంది పేషెంట్లకు ఇబ్బందులు కలిగించకూడదని కేసీఆర్ మంగళవారం ఓ వీడియో సందేశంలో విజ్ఞప్తి చేశారు. దీంతో బుధవారం దవాఖాన

మిగతా 2లో

## 18న హైదరాబాద్‌కు రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**యదార్థవాది, హైదరాబాద్, 13 డిసెంబర్ :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన రీతిలో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లపై సీఎస్ వివిధ శాఖల అధికారులతో బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. శీతాకాల విడిది లో భాగంగా రాష్ట్రపతి ఈ నెల 18న హైదరాబాద్‌కు రానున్నారు. ఐదు

మిగతా 5లో

## సినీ పరిశ్రమలో కొందరికి డ్రగ్స్ అలవాటు

- వారి కారణంగా మొత్తంగా పరిశ్రమకే చెడ్డపేరు..
- మహిళా భద్రతకు ప్రాధాన్యం: కొత్తకోటశ్రీనివాస్
- హైదరాబాద్ సీపీగా బాధ్యతల స్వీకరణ
- శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం: మహంతి
- సైబరాబాద్ సీపీగా బాధ్యతల స్వీకరణ
- రాచకొండ సీపీగా బాధ్యతల స్వీకరణ




**యదార్థవాది, హైదరాబాద్, 13 డిసెంబర్ :** "డ్రగ్స్ ముఠాలు వెంటనే నగరం నుంచి వెళ్లిపోవాలి. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటాం. సినిమా ఇండస్ట్రీలో కొంతమంది డ్రగ్స్ తీసుకుంటున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఆ

మిగతా 2లో

## స్పీకర్ పదవి కోసం గడ్డం ప్రసాద్ కుమార్ నామినేషన్



**యదార్థవాది, హైదరాబాద్, 13 డిసెంబర్ :** అసెంబ్లీ స్పీకర్ పదవి కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ నామినేషన్ దాఖలు

మిగతా 6లో

## మీ మైండ్‌సెట్ మారాలి

- సిద్దిపేట బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రజలు కాంగ్రెసకు తీర్పునిచ్చారు, ఆ తీర్పును గౌరవించాలి
- ప్రతి దాంట్లో మతపరమైన అంశాలు తెస్తే జాగ్రత్త
- బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలపై రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి ప్రభాకర్ ఆగ్రహం




## అసెంబ్లీ సమావేశాలకు అంతా సిద్ధం



**యదార్థవాది, హైదరాబాద్, 13 డిసెంబర్ :** తెలంగాణ శాసనసభ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. గత వారం సభ్యుల ప్రమాణ స్వీకారం తర్వాత సభ వాయిదా పడింది. మరో వైపు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఎన్నికకు స్పీకర్ గా గడ్డం ప్రసాద్ ఒక్కరే నామినేషన్ వేశారు. తెలంగాణ శాసన సభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. గత వారం సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం సభ వాయిదా పడింది. మరోవైపు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఎన్నికకు నేటి నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. తెలంగాణ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ నుంచి ఎన్నికయ్యారు. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో జౌళి శాఖ మంత్రిగా పనిచేశారు. గుడిసెల

మిగతా 6లో

విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు-2023ను కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా బిల్లును మూజువాణి ఓటుతో రాజ్యస సభ ఆమోదం తెలిపింది. గతవారం లోక్‌సభలో ఈ బిల్లుకు ఆమోదం తెలిపింది. బిల్లుపై చర్చ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానమిస్తూ.. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం.. తెలంగాణలో కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు తప్పనిసరి అని చెప్పారు. సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని స్థానికుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజలకు ఉన్నత విద్య, పరిశోధనా సౌకర్యాలను సులభతరం చేస్తుందన్నారు. గిరిజన విద్యపై దృష్టి పెట్టడమే కాకుండా.. ట్రైబల్ యూనివర్సిటీ ఇతర సెంట్రల్ యూనివర్సిటీల మాదిరిగానే విద్య, ఇతర కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు.

మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ బుధవారం భద్రాచలం ఐటిడిఎ పిఓ ప్రతిక్ జైన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. మణుగూరు గ్రామపంచాయతీని 2005 సంవత్సరంలో మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారని , నేటి వరకు సుమారు 18 సంవత్సరాల పాటు ఉపాధి హామీ పథకం వర్తించలేదని ఫలితంగా ఎన్నో వేల మంది గిరిజనులు జీవన ఉపాధిని కోల్పోయారని పిఓ కు తెలిపారు.మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం అన్నారం కొత్త కొండాపురం రాజుపేట విటల్ రావు నగర్ బాపన కుంట మణుగూరు శేషగిరి నగర్ భగత్ సింగ్ నగర్ కాళీమాత ఏరియా సుందరయ్య నగర్ ఆదర్శనగర్ కుంకుడు చెట్ల గుంపు మొదలైన గ్రామాల్లో ఉన్న గిరిజనులకు ఉపాధి అవకాశాలు లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి కూలి పనులు చేసుకుంటున్నారని ఆమె వివరించారు. మండలంలో సుమారు 12,000 మంది గిరిజనులు



ఉపాధికి దూరంగా ఉన్నారని, గిరిజనులందరికీ అందరికీ ఉపాధి పని కల్పించాలని పాల్వంచదుర్గ ఐటీడీఏ పీవో ప్రతిక్ జెన్ కు విజ్ఞప్తి చేసారు.




యదార్థవాది,సిద్దిపేట 13 డిసెంబర్: జిల్లాలో ఉన్న ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆర్‌టిఐ బోర్డ్ లతో పాటు ఏసిబి అధికారుల ఫోన్ నంబర్‌లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతూ కౌన్సిల్ ఫర్ సిట్జెన్ రైట్స్ ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీసీఆర్ జిల్లా అధ్యక్షుడు గుండ్ల శివ చంద్రం మీడియా స్టేట్ కోఆర్డినేటర్ సాజిద్ మాట్లాడుతూ పారదర్శక పాలన కోసం సీసీఆర్ సంస్థ పాటుపడుతుందని అన్నారు సీసీ ర్ జాతీయ కమిటీ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసిబి అధికారుల ఫోన్ నంబర్లు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించామన్నారు. ప్రజలకు అంటీ కర్రెప్షన్ బ్యూరో పై అవగాహన కల్పించడానికి, తమ హక్కులను కాలరాసే అధికారులపై ఫిర్యాదు చేయడానికి తప్పకుండా ఏసిబి బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు, అదనపు కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించడమే కాకుండా అప్పటికప్పుడు ఫోన్ లో అధికారులతో మాట్లాడి ఏసిబి అధికారుల ఫోన్ నెంబర్ లతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారని తెలిపారు. కార్యక్రమంలో సీసీ ఆర్ సభ్యులు శివ ఫారూఖ్ అలీ శ్రీనివాస్ రెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సినీ పరిశ్రమలో కొందరికి డ్రగ్స్ అలవాటు

(మొదటి పేజీ తరువాయి భాగం)

కొంతమంది కారణంగా మొత్తంగా ఇండస్ట్రీకి చెడ్డపేరు వస్తోంది. ఈ విషయంలో పోలీసులకు ఇండస్ట్రీ పెద్దలు సహకరించాలి. త్వరలోనే సినిమా పెద్దలతో సమావేశం నిర్వహిస్తాం. డ్రగ్స్ తీసుకునేవారి గురించి మాకెందుకులే అని వారు అనుకోవద్దు" అని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శ్రీనివాస్ రెడ్డికి పాత సీపీ సందీప్ శాండిల్య పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. నగరాన్ని, రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహితంగా మార్చాలని, డ్రగ్స్ మహమ్మారిపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల సూచించిన విషయాన్ని గుర్తు చేశారు. హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ నగరంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. గంజాయి, మాదకద్రవ్యాల మహమ్మారిని అంతం చేయాల్సిందేనని.. పబ్బులు, బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. డబ్బుకోసం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ అవహేళనకు గురైంది

ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది అవహేళనకు గురైందని, కొంతమంది సిబ్బంది దాన్ని తప్పుగా అర్థం చేసుకొని.. నేరస్థుల విషయంలోనూ స్నేహపూర్వకంగా ఉన్నారని కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపై అలా జరగదని.. బాధితులతో మాత్రమే పోలీస్ సిబ్బంది ఫ్రెండ్లీగా ఉంటారని, నేరస్థుల పట్ల కఠినంగా ఉంటారని స్పష్టం చేశారు. గతంలో ఒత్తిళ్లకు తలొగ్గి తప్పుదోవ పట్టించి నీరుగార్చిన కేసులను బయటకు తీస్తామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ సిటీగా, విశ్వనగరంగా రూపుదిద్దుకుంటోందని, నగరంలో ట్రాఫిక్ సమస్య, గ్యాంబ్లింగ్, డ్రగ్స్ రూపంలో సవాళ్లను అ?ధిగమించాల్సి ఉందన్నారు.

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే మీడియా పోలీసు వ్యవస్థలో తప్పొప్పులను బయటపెడుతూ సిబ్బందిని కార్యోన్ముఖులను చేయాలని అభిలషించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు. నగరంలో ఇప్పటికే షీటీమ్స్ బాగా పనిచేస్తున్నాయని.. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ వంటి వాటికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక సైబరాబాద్ నూతన సీపీగా అవినాశ్ మహంతి కూడా బాధ్యతలు స్వీకరించారు. కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. సమస్యలతో వచ్చే ప్రజలకు పూర్తి సహాయ సహకారాలు అందించి వారికి న్యాయం కలిగేలా చూడటమే పోలీసుల బాధ్యత అన్నారు. కాగా నేరనియంత్రణ, మహిళా భద్రత, ట్రాఫిక్ సమస్యల తీర్చడానికి అధిక ప్రాధాన్యమిస్తామని రాచకొండ కొత్త కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. నేర నియంత్రణలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తామని తెలిపారు. సీపీగా ఆయన బాధ్యతలు చేపట్టారు.

# మీ మైండ్‌సెట్ మారాలి

- సిద్దిపేట బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రజలు కాంగ్రెసకు తీర్పునిచ్చారు, ఆ తీర్పును గౌరవించాలి
- ప్రతి దాంట్లో మతపరమైన అంశాలు తెస్తే జాగ్రత్త
- బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలపై రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి ప్రభాకర్ ఆగ్రహం
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్‌తో, సిద్దిపేట బస్టాండ్‌లో ప్రయాణికులతో ముచ్చట

**యదార్థవాది, సిద్దిపేట, 13 డిసెంబర్ :** "ప్రజాస్వామ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తే బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని, ఎక్కువ రోజులు ఉండదని సభ్యసమాజం అసహ్యించుకునేలా మాట్లాడుతున్నారు. బుద్ధి, జ్ఞానం లేని వారే ఇలా మాట్లాడుతారు. మీ మైండ్‌సెట్‌ను మార్చుకోవాలి" అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బుధవారం సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం దాదాపు గంటకు పైగా వాకింగ్ చేశారు. వాకింగ్ చేస్తున్న సమయంలో వ్యాయామం చేసేందుకు వచ్చిన పట్టణ వాసులతో కరచాలనం చేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేసిన పథకాలను వివరిస్తూ, వంద రోజుల్లో మిగతా పథకాలు అమలు చేస్తామని వారితో చెప్పారు. పలువురు మంత్రితో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఈనెల 7న మంత్రి వర్గం ఏర్పడి వారం రోజులు కూడా కాకముందే 110 సీట్లలో కనీసం డిపాజిట్ రాని బీజేపీ, మాజీమంత్రి, ఎంపీగా చేసిన కడియం శ్రీహరి లాంటి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ కాలం కొనసాగదని వ్యాఖ్యలు చేయడం అవివేకమన్నారు. ప్రతిపక్షంలో ఉండి బాధ్యతగా వ్యవహరించి, ప్రభుత్వ లోటుపాట్లు ఉంటే చూపించాలే తప్ప, ప్రజాస్వామ్యానికి విలువనివ్వకపోవడం సరికాదని సూచించారు. వారి నెగిటివ్ ఆలోచనా విధానాలను మార్చుకోవాలన్నారు. ప్రభుత్వం మారిందని విధివిధానాలు కూడా మారయని చెప్పారు. ప్రతిపక్షాలకు విలువ ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దాన్ని వినియోగించకుండా రాజకీయాలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదని ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేతే జాగ్రత్త అని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ వీడి వెళ్తారని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతున్నారని, ఆయన ఏమైనా జ్యోతిష్యం చదివారా? అని ప్రశ్నించారు. జాగ్రత్త రాజాసింగ్ అంటూ పొన్నం మండిపడ్డారు. సీనియారిటీ ప్రకారం ప్రొటెం స్పీకర్‌ను నియమిస్తారని, ప్రతిసారి మతపరమైన అంశాన్ని తీసుకు రావాలని చూస్తే బాగుండదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దింపేందుకు బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలు ఒక్కటై హంగ్ తీసుకొచ్చేలా వ్యూహాలు, కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచిన బిడ్డలు ఎవరూ కూడా పార్టీని వీడరని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఇకనైనా మీ మూరపు ఆలోచనలు మానుకోవాలని హెచ్చరించారు.

## ఆర్టీసీని నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం



గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని, తమ ప్రభుత్వంలో ఆర్టీసీని బలోపేతం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన సిద్దిపేట పట్టణంలోని మోడ్రన్ బస్టాండ్‌ను సందర్శించి మహాలక్ష్మి అమలుపై మహిళలు, ప్రయాణికులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు ఇక నుంచి బస్‌పాస్ తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలా? అంటూ పలువురు మహిళలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మీకోసం ఉందని మీ సౌకర్యం కోసం సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులందరం కలిసి నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తున్నామని చెప్పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులతో మాట్లాడారు. మంత్రి వెంట డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, నాయకులు పూజల హరికృష్ణ, శ్రీనివాసగౌడ్, అత్తుఇమామ్, గయాసుద్దీన్, రాశద్, గంప మహేందర్, సీపీఎం నాయకుడు మంద పవన్ ఉన్నారు.

## మంత్రికి ఘన స్వాగతం

**యదార్థవాది, కోహెడ, 13 డిసెంబర్ :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రిగా పదవి చేపట్టిన అనంతరం మొదటిసారి కరీంనగర్‌కు వెళ్తున్న పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. కోహెడ మండలం శనిగరం రాజీవ్ రహదారిపై మంత్రిని కార్యకర్తలు, నాయకులు ఎత్తుకుని హర్షం వ్యక్తం చేశారు.

అలాగే బెజ్జంకి మండలం రేగులపల్లి, బెజ్జంకి క్రాసింగ్ రాజీవ్ రహదారిపై కాంగ్రెస్ నాయకులు, మండలంలోని గౌడ సంఘం నాయకులు మంత్రిని, మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలు, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యంను గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. కార్యక్రమంలో కోహెడ మండలాధ్యక్షుడు మంద ధర్మయ్య, సామాజిక సేవకురాలు కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజుల, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్, మాజీ సర్పంచ్‌లు భీంరెడ్డి మల్లారెడ్డి, దొమ్మాట జగన్‌రెడ్డి, గొరిట్యాల లక్ష్మణ్, గుజ్జుల నర్సింహారెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్‌రఫీ, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు చింతకింది శంకర్, గూడ స్వామి, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దూలం శ్రీనివాసగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షుడు చెప్యాల శ్రీనివాస్ గౌడ్, ఐలేని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# సొంత పన్నుల్లో తెలంగాణ అగ్రపథం

- రాష్ట్ర రాబడిలో 73 శాతం సొంత పన్నులే..
- కేసీఆర్ సంస్కరణల ఫలితంగానే ఆర్థిక వృద్ధి
- అప్పుల కట్టడిలోనూ ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం
- మన తర్వాతే మహారాష్ట్ర, హర్యానా, తమిళనాడు
- రాబడులు - ఆర్థిక సామర్థ్యంపై ఆర్బీఐ నివేదిక




**యదార్థవాది, హైదరాబాద్, 13 డిసెంబర్:** తెలంగాణ.. దశాబ్దాల చీకట్లను తొమ్మిదేండ్లలోనే చీల్చుకొని వెలుగుల వైపు పరుగులు తీసింది. స్వరాష్ట్రం సిద్ధిస్తే పరిపాలనే చేతకాదన్నోళ్లకు సుపరిపాలనంటే ఎట్లుంటదో ప్రత్యక్షంగా చూపింది. ఆర్థికమంటే వాళ్లకేం తెలుసు అన్నోళ్లకే ఆర్థిక రంగంలో పాఠాలు బోధించేస్థాయికి ఎదిగింది. ఇదంతా%శా% శతాబ్దాల చరిత్రం కాదు. ఈ అద్భుతమంతా కేవలం తొమ్మిదేండ్లలోనే తెలంగాణ సాధించిన ఘనత. దేశంలోని అనేక రాష్ట్రాలకు తెలంగాణ రోల్‌మోడల్‌గా మారింది. తొమ్మిదేండ్లలోనే ఆర్థిక రంగంలో అనూహ్య అభివృద్ధి సాధించింది. సొంత పన్నుల రాబడిలో అగ్రస్థానంలో నిలిచిందని రిజర్వు బ్యాంక్ తాజా గా వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ రాష్ట్రాల బడ్జెట్‌లను రిజర్వు బ్యాంక్ విశ్లేషించింది. రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులపై నివేదిక విడుదల చేసింది.

## సొంత పన్నుల్లో అగ్రస్థానం

తెలంగాణ సహా వివిధ రాష్ట్రాలు పన్నుల రాబడిలో 70% కంటే ఎకువ ఆదాయాన్ని సొంత పన్నులతోనే పొందుతున్నట్టు ఆర్‌బీఐ తన నివేదికలో విశ్లేషించింది. తెలంగాణలో సొంత పన్నుల ఆదాయం వాటా 2021-22లో 73.2%, 2022-23లో 72.8%, 2023-24లో 72.7% ఉన్నట్టు ఆర్‌బీఐ తెలిపింది. సొంత పన్నుల రాబడిలో తెలంగాణ అగ్రపథాన నిలవగా.. ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర, హర్యానా, తమిళనాడు, గుజరాత్, కర్ణాటక, కేరళ, పంజాబ్ రాష్ట్రాలు ఉన్నట్టు పేర్కొన్నది. తొమ్మిదేండ్లలో సొంత పన్నుల రాబడి మార్గాలను తెలంగాణ ప్రభుత్వం ఏ విధంగా పెంచుకున్నదో ఆర్‌బీఐ వివరించింది. వాణిజ్య పన్నుల శాఖను స్వయంగా పర్యవేక్షించిన కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా అనేక సర్కిళ్లు ఏర్పాటు చేశారు. శాఖాపరమైన పరిశోధనలు, విశ్లేషణల కోసం ఎకనమిక్ ఇంటెలిజెన్స్ యూనిట్లను ఏర్పాటు చేశారు. దీంతోపాటు 'నా బిల్లు-నా హకు' నినాదంతో కొనుగోలుదారులు ప్రతి చెల్లింపునకు బిల్లు డిమాండ్ చేసే విధానం అమలు చేశారు.

# చెయ్యెత్తి జై కొడుతున్న మున్సిపాల్టీలు

**యదార్థవాది, అదిలాబాద్, 13 డిసెంబర్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోపాటు స్థానిక సంస్థల్లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. రాష్ట్రంలో అధికారంలో లేకపోవడం, స్థానికంగా పార్టీ అభ్యర్థులు కూడా గెలవకపోవడంతో భారాస పార్టీకి చెందిన స్థానిక సంస్థల మెజార్టీ ప్రజాప్రతినిధులు ప్రత్యామ్నాయంగా 'చేయి' పట్టుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. 'కారు' దిగి 'హస్తం' గూటికి చేరేందుకు ప్రయత్నిస్తున్నారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు ఆరు నెలలోపు జరుగనున్నాయి. దీంతో వచ్చే ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ తరఫున పోటీ చేయాలని ప్రస్తుత బీఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు భావిస్తున్నారు. ఇక మున్సిపల్ ఎన్నికలకు మరో ఏడాది గడువు ఉండడంతో చైర్మన్/చైర్‌పర్సన్, వైస్ చైర్మన్/వైస్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసానికి కాంగ్రెస్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు పావులు కదుపుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పాలకవర్గాలే ఉన్నాయి.

పదేళ్లుగా బీఆర్ఎస్ అధికారంలో ఉండడంతో అన్ని మున్సిపాలిటీలను బీఆర్ఎస్ తన ఖాతాలో వేసుకుంది. అయితే ఇప్పుడు బీఆర్ఎస్ ఓడిపోవడంతో, విపక్షంలో ఉన్న కాంగ్రెస్ నేతలు వాటిని తమ ఖాతాలో వేసుకునేందుకు పావులు కదుపుతున్నారు.ప్రస్తుతం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని తెలంగాణలోని బెల్లంపల్లి, మంచిర్యాల మున్సిపాలిటీల్లో ప్రస్తుత చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారు. బెల్లంపల్లిలో మొన్నటి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉండగా, ఇప్పుడు కాంగ్రెస్ గెలిచింది. దీంతో కాంగ్రెస్ కౌన్సిలర్లు అవిశ్వాస అస్త్రం సంధించారు. ఈమేరకు కమిషనర్‌కు పార్టీలకు అతీతంగా సంతకాలతో లేఖ ఇచ్చారు. ఇక మంచిర్యాలలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. మొన్నటి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఉన్నారు. ఇప్పుడు అక్కడ కాంగ్రెస్ నేత ప్రేమ్‌సాగర్‌రావు గెలిచారు. దీంతో మంచిర్యాల మున్సిపాలిటీ పాలకవర్గంపై అవిశ్వాసానికి రహస్యంగా మంతనాలు జరుపుతున్నారు.నిర్మల్, ముథోల్ స్థానాలను మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచింది. ఖనాపూర్‌లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఈ మూడు నియోజకవర్గాల్లోనూ మొన్నటి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. వారు ఈసారి ఓడిపోయారు. దీంతో ఆ పార్టీ శ్రేణులు అంతర్మథనంలో పడ్డాయి. నిర్మల్ పురపాలక సంఘం చైర్మన్‌తోపాటు మెజార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లాలోని సీనియర్ నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు తెలిసింది.

నిర్మల్ పురపాలక సంఘంలో 42 వార్డులు ఉండగా.. 2020 జనవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30, కాంగ్రెస్ 7, ఏఐఎంఐఎం రెండు స్థానాలు కైవసం చేసుకోగా.. స్వతంత్రులు ఇద్దరు, బీజేపీ నుంచి ఒక్కరు గెలుపొందారు. కొన్ని నెలలు గడిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన కౌన్సిలర్లు ఒక్కొక్కరూ పార్టీలు మారారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్క కౌన్సిలర్ కూడా లేరు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలో చేరేందుకు బీఆర్ఎస్‌కు చెందిన 16 మంది కౌన్సిలర్లు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. మిగతా 14 మందిలో ఒకరు మూడు నెలల క్రితం బీజేపీలో చేరారు. మరో ఆరుగురు కూడా అందులో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారు. మిగిలిన ఏడుగురు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు.ఇక కొత్తగా ఏర్పడిన ఖానాపూర్ పట్టణంలో 12 వార్డులు ఉండగా.. అప్పుడు జరిగిన ఎన్నికల్లో భారాస ఆరు, కాంగ్రెస్ అయిదు, ఒక స్థానంలో బీజే పీ గెలిచింది. గతేడాది ఇక్కడి మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్‌పై తొమ్మిది మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాన నోటీసును అప్పటి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డికి అందించారు. ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా చాలా పురపాలక సంఘాల చైర్మన్లపై అవిశ్వాస తీర్మానాల అలజడి నెలకొనగా.. కొత్త మున్సిపల్ చట్టం ప్రకారం 'పుర'పాలకవర్గం కొలువుదీరి నాలుగేళ్లు పూర్తయితేనే అవిశ్వాస తీర్మాన నోటీసు ఇచ్చే అవకాశం ఉంది. ఆ సమయంలోనే అవిశ్వాస తీర్మాన నోటీసులపై ప్రభుత్వం స్పందించలేదు.

వచ్చే జనవరి నెలాఖరుతో నాలుగేళ్ల 'పుర'పాలన ముగియనున్న నేపథ్యంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ఇక్కడి పురపాలక సంఘంలో తొమ్మి మంది కౌన్సిలర్లు సమాయత్తమవుతున్నట్లు తెలిసిందిఇక నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపాలిటీలోనూ ప్రస్తుత పాలకవర్గంపై అవిశ్వాసానికి కౌన్సిలర్లు కసరత్తు చేస్తున్నారు. మంగళవారం మెజారిటీ కౌన్సిలర్లు రహస్యంగా సమావేశమయ్యారు. మొన్నటి వరకు ఆర్మూర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉండగా, ప్రస్తుతం అక్కడ బీజేపీ గెలిచింది. దీంతో వీళ్లు కూడా పాలకవర్గాన్ని దించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. 26 మంది కౌన్సిలర్లు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. అవిశ్వాసానికి అనుమతి ఇవ్వాలని కోరారు.

# బీఆర్ఎస్ అధినేతకు ప్రముఖుల పరామర్శ

(మొదటి పేజీ తరువాయి భాగం)

ప్రాంగణంలో సందర్శకుల తాకిడి తగ్గిందని, ఎవరికీ ఇబ్బందులు కలుగలేదని వైద్యులు పేర్కొన్నారు.

## డ్రాగన్ ఎలిఫెంట్ పుస్తకంతో కేసీఆర్ కాలక్షేపం

తుంటిఎముక మార్పిడి శస్త్ర చికిత్స అనంతరం కేసీఆర్ బుధవారం సందర్శకుల తాకిడి తగ్గటంతో తన దగ్గరికి వచ్చిన ప్రముఖులకు అభివాదం చేస్తూ విశ్రాంతి తీసుకున్నారు. అదే సమయంలో ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త అకోశ్‌గులాటీ, షెంగ్‌ఫాన్ సంపాదకత్వంలో వెలువడిన 'ది డ్రాగన్ అండ్ ది ఎలిఫెంట్', 'అగ్రికల్చరల్ అండ్ రూరల్ రిఫార్మ్స్' అనే పుస్తక పఠనం చేశారు. కేసీఆర్ పుస్తకం చదువుతున్న ఫొటోను రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ ట్వీట్ చేశారు.



యదార్థవాది, హైదరాబాద్, 13 డిసెంబర్: కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటే అని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలిని డిమాండ్ చేశారు. ఆర్థిక పరిస్థితిని సాకుగా చూపి హామీలను తుంగలో తొక్కే ప్రయత్నం జరుగుతుం దన్నారు. మూడు పార్టీలు ఒక్కటేనని స్పీకర్ ఎన్నిక స్పష్టం చేస్తోందన్నారు. రైతుబంధును వెంటనే రైతు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. రూ.500 గ్యాస్ కోసం ఏజెన్సీల ముందుకు మహిళలు క్యూ కడుతున్నారన్నారు. బీజేపీ పోరాటం వలనే కేసీఆర్ సర్కార్‌పై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ఉచిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎవరు ఎవరితో కుమక్కు అయ్యారో తాజా పరిణామాలే ఉదాహరణ అని చెప్పుకొచ్చా రు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓట్ల శాతం, సీట్లను గణనీయంగా పెంచుకుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ మెజారిటీ సీట్లు గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

## సీఎంగా జగన్ కే మద్దతు

యదార్థవాది, తిరుపతి, 13 డిసెంబర్: ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. గెలుపు కోసం అన్ని పార్టీలు వ్యూహాలు రూపొందిస్తున్నాయి. వైసిపి ఒంటరి పోరుకు సిద్ధపడుతుండగా.. టిడిపి, జనసేన పొత్తుతో ముందుకెళ్తున్నాయి. బిజెపి ఈ కూటమితో కలిసి వస్తుందని ప్రచారం జరుగుతోంది. కానీ దీనిపై స్పష్టత లేదు. కాంగ్రెస్, వామపక్షాలు ఎటువైపు వెళ్తాయో తెలియడం లేదు. ఈ తరుణంలో ప్రముఖ ఎన్నికల విశ్లేషకుడు ఏపీలో పబ్లిక్ పల్స్ ను బయటపెట్టారు. ఇక్కడి నుంచి వారం వారం ప్రజాభిప్రాయాన్ని వెల్లడించనున్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణ ఎన్నికల సమయంలో ప్రముఖ సెఫాలజిస్ట్, ఎన్నికల ఫలితాల విశ్లేషకులు పార్ధ దాస్ ప్రజల మూడ్ ను స్పష్టంగా తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉంటుందని వెల్లడించారు. అందుకు తగ్గట్టుగానే అక్కడ ఫలితాలు వచ్చాయి. ఏపీలో తాజాగా నిర్వహించిన సర్వేలో వెల్లడైన అంశాలను బయటపెట్టారు. వైసిపికి 46% ప్రజల మద్దతు ఉంది. టిడిపికి 40 శాతం, జనసేనకు 11 శాతం మద్దతు ఉన్నట్లు వెల్లడించారు. ఇతరులకు ఒక శాతం మాత్రమే ప్రజా మద్దతు ఉందని విశ్లేషించారు. ఇక పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి వైసీపీకి 48%, టిడిపికి 43%, జనసేనకు ఎనిమిది శాతం ప్రజల మద్దతు ఉందని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ పార్టీకి ఒక శాతం మద్దతు ఉందని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రిగా ప్రజలు ఎవరు కోరుకుంటున్నారు అన్నదానిపై ప్రజాభిప్రాయాన్ని వెల్లడించారు. ముఖ్యమంత్రిగా సీఎం జగన్ 46% మంది ప్రజలు కోరుకుంటుండగా.. చంద్రబాబు సీఎం కావాలని 36% మంది ప్రజలు కోరుకుంటున్నారు. లోకేష్ కు 8 శాతం, పవన్ కళ్యాణ్ కు 10 శాతం మంది కోరుకుంటున్నారు. ఇక ప్రధానికి సంబంధించి 42 శాతం మంది ప్రజలు మోడీకి, 39 శాతం మంది రాహుల్ గాంధీని కోరుకుంటున్నట్లు ఈ పల్స్ తెలియజేస్తోంది. ఏపీలోని రాజమండ్రి సిటీ, శ్రీకాళహస్తి, పెదకూరపాడు, నెల్లూరు సిటీ నియోజకవర్గాల్లో ఈ పల్స్ సర్వేను నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇకనుంచి ప్రతివారం ఇదేవిధంగా అంచనాలను వెల్లడిస్తామని పార్థ దాస్ వెల్లడించారు. మొత్తానికైతే టిడిపి జనసేన కూటమిపరంగా ముందంజలో ఉండగా.. పార్టీలు వేరువేరుగా పోటీ చేస్తే వైసిపి ముందంజలో ఉండే అవకాశం ఉంది. అయితే ముఖ్యమంత్రిగా చంద్రబాబు కంటే పది శాతం మంది ప్రజలు జగన్ ను కోరుతుండడం విశేషం.

## ఎయిర్‌పోర్ట్‌కు 15 నిమిషాలకో బస్సు

- 49 పుష్పక్ ఏసీ బస్సులు
- నాలుగు రూట్లలో పుష్పక్ బస్సుల పరుగులు




యదార్థవాది, హైదరాబాద్, 13 డిసెంబర్: రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రూట్లపై ప్రత్యేక దృష్టి సారించిన గ్రేటర్ ఆర్టీసీ 49 పుష్పక్ ఏసీ బస్సులను నాలుగు రూట్లలో 24 గంటల పాటు నడుపనుంది. ఎయిర్‌పోర్ట్‌కు పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు సర్వీసులు అందుబాటులోకి తెస్తున్నదని ఆర్టీసీ ఉన్నతాధికారులు తెలిపారు. ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే వారు రూ.5,260తో నెలవారీ బస్‌పాస్ తీసుకుంటే రోజూ పుష్పక్ ఏసీ బస్సుల్లో తమ గమ్యస్థానాలకు చేరవచ్చని అధికారులు చెబుతున్నారు. పుష్పక్ బస్సుల్లో రూ. 300 చార్జీతో బస్ టికెట్ తీసుకున్న ప్రయాణికులు మూడుగంటల పాటు ఆ టికెట్‌తో సిటీ బస్సుల్లో తిరిగొచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు. మియాపూర్ ఎక్స్‌రోడ్, జేబీఎస్, సికింద్రాబాద్‌ల నుంచి పుష్పక్ ఏసీ బస్సుల ఆపరేషన్ నిర్వహిస్తునట్లు గ్రేటర్ ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు తెలిపారు.

### ఏజే రూట్ నెంబర్‌లో 20 బస్సులు

మియాపూర్ ఎక్స్‌రోడ్ నుంచి రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు రోజుకు 20 బస్సులు నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. మియాపూర్ మెట్రోస్టేషన్, జేఎన్‌టీయూ, ఫోరమ్ మాల్, మలేషియన్ టౌన్‌షిప, శిల్పారామం, మైండ్ స్పేస్, బయోడైవర్‌సిటీ, టెలికాంనగర్, గచ్చిబౌలి ఓఆర్ఆర్ నుంచి రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టుకు 15 నిమిషాలకు ఓ బస్సు నడుపుతున్నారు. మియాపూర్ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు 90 నిమిషాల్లో బస్సు చేరుకుంటుందని అధికారులు చెబుతున్నారు.



కార్యకలాపాలను సహించేది లేదన్నారు. హైదరాబాద్ నూతన సీపీగా శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. పబ్స్, రెస్టారెంట్లు, ఫామ్‌హౌస్ యజమానులు...డ్రగ్స్ వ్యవహారంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. డ్రగ్స్ ముఠాలు సరఫరాను బంద్ చేయాలని, డ్రగ్స్ ను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సినీ పరిశ్రమలోని వారు కూడా డ్రగ్స్ వాడుతున్నట్టు తెలిసిందని వారు మారాలని సీపీ సూచించారు. లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. డ్రగ్స్ మూలాలుంటే సహించేది లేదని, దీనిపై సినీ రంగానికి చెందిన పెద్దలతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.

హైదరాబాద్ కమిషనరేట్‌లో విధులు నిర్వహించడం సవాళ్లతో కూడుకున్నదన్నారు శ్రీనివాస్ రెడ్డి. డ్రగ్స్ మహమ్మారిని కూకటి వేళ్లతో పెకిలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు. చట్టాన్ని గౌరవించే వారితో ఫ్రెండ్లీ పోలీసింగ్.. ఉల్లంఘించే వారితో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది సహకారంతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానన్నారు శ్రీనివాస్ రెడ్డి. ప్రజలకు వేగంగా సేవలు అందించేందుకు కృషి చేస్తామని, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అనేక సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. తన మార్క్ పాలన చూపించే ప్రయత్నం చేస్తున్నారు. పనిలో పనిగా డ్రగ్స్ వ్యవహారం పైన రేవంత్ ఫోకస్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ దందా తెలంగాణలో జరగడానికి వీల్లేదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులకు ఏం అవసరమో అది ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ మేరకు నార్కోటిక్ బ్యూరోకు సందీప్ శాండిల్యను డైరెక్టర్ గా నియమించారు. 2017లో టాలీవుడ్‌లో డ్రగ్స్ కేసు భారీగా ప్రకంపనలు రేపింది. గతంలో టాలీవుడ్‌ను డ్రగ్స్‌తో షేక్ చేసిన కెల్విన్ ను పోలీసులు పట్టుకోవడంతో సినీ తారల పేర్లు ఒక్కొక్కటి గా బయటకొచ్చాయి. ఈ కేసుపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సిట్ నియమించి విచారణ చేపట్టారు. రవితేజ, ఛార్మీ, రకుల్ ప్రీత్ సింగ్, రానా, పూరి జగన్నాథ్, నవదీప్, తరుణ్, తనీష్, సుబ్బరాజు, ముమైత్ ఖాన్ సహా పలువురు సెలబ్రిటీలను విచారించి..వారి నుంచి గోళ్లు, వెంట్రుకల నమూనాలను సేకరించారు.మొత్తం 12 కేసులు నమోదుచేసిన పోలీసులు 7 చార్జిషీట్లు వారిపై అప్పట్లో దాఖలు చేశారు. దర్యాప్తులో భాగంగా అప్పటి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో టాలీవుడ్‌కు చెందిన అనేక మందిని విచారించి.. వారి వాంగ్మూలం నమోదు చేశారు. డ్రగ్స్ వాడుతున్నదీ, లేనిదీ శాస్త్రీయంగా నిర్ధారించేందుకు వీరందరి గోళ్లు, వెంట్రుకలు సేకరించి ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. అన్ని కోణాల్లో దర్యాప్తుతో పాటు సాక్షులనూ విచారించారు. దాదాపు మూడేళ్లపాటు దర్యాప్తు చేసినా మత్తుమందుల వాడకంపై ప్రాథమిక ఆధారాలూ లభించలేదు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దర్యాప్తు ముగి సిన తరుణంలో అకస్మాత్తుగా ఈడీ అధికారులు ఎంట్రీ ఇచ్చారు. దీంతో ఈ వ్యవహారంపై మళ్లీ కొత్తగా సినీ ప్రముఖులపై కేసు నమోదు చేశారు. డ్రగ్స్ దిగుమతితో పాటు విదేశాలకు నిధుల మళ్లింపు కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. దీనిలో భాగంగా తెలుగు సినీ పరిశ్రమకు చెందిన హీరో రవితేజ, ఛార్మీ, రకుల్ ప్రీత్ సింగ్, రానా, పూరి జగన్నాథ్, నవదీప్, తరుణ్, తనీష్, సుబ్బరాజు, ముమైత్ ఖాన్ వంటి వారిలో 12మందిని విచారించారు.

## ఇసుక అక్రమ రవాణాను ఆపేదెవరు?

- పెద్దఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండి
- అభివృద్ధి పనుల ముసుగులో అక్రమ దందా



యదార్థవాది, చర్ల డిసెంబర్ 13: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని గుంపెనగుడెం, కొత్తపల్లి, వీరాపురం గ్రామాల నుంచి ఏటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ప్రతిరోజు 10 నుండి 15 ట్రాక్టర్లతో ఇసుక రవాణా విచ్చలవిడిగా జరు గుతుంది. ఇదివరకు మండలంలో అధికారులు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను జెసిబిలను సీజ్ చేసినప్పటికీ ఇసుక దందా మాత్రం యదేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. అక్రమ ఇసుక రవాణా పై గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పగలు,రాత్రి అనే తేడా లేకుండా యదేచ్ఛగా మండల ప్రధాన రహదారుల గుండా అధిక లోడు వేసుకొని మితిమీరిన వేగంతో శబ్ద కాలుష్యంతో గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. ఒకటి రెండు ట్రిప్పులు వేసే ట్రాక్టర్లను అధికారులు పట్టుకొని సీజ్ చేస్తున్న అధికారులకు పట్టపగలు పదుల సంఖ్యలో వందల ట్రిప్పులు తోలుతున్న ట్రాక్టర్లు కనబడుట లేదా అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన కొందరు బడబాబులు అధికారుల అండదండలతో ఇదేమి లెక్కచేయకుండా ప్రభుత్వ ఆదాయాన్ని భారీగా గండికోడుతూ మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు.

వీరి అక్రమ వ్యాపారంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది.ఇకనైనా సంబంధిత జిల్లా, మండల అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్ ఫోన్!

### కేంద్ర ప్రభుత్వ ముఖ్యులతో సమావేశం ఏర్పాటుకు చొరవ చూపాలని విజ్ఞప్తి

యదార్థవాది, హైదరాబాద్, 13 డిసెంబర్: కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం ఫోన్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణకు రావాల్సిన నిధులు, ఇతర అంశాలపై పరస్పర సహకారం ఉండాలని సీఎం అన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేసేలా చొరవ చూపాలని కిషన్‌రెడ్డిని కోరారు. మరోవైపు బుధవారం కూడా సీఎం సచివాలయంలో పలు శాఖలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ముఖ్యంగా ధరణి, మెట్రో రైల్ తదితరాలపై క్షుణ్ణంగా సమీక్ష జరిపారు. మధ్యాహ్నం సమయంలో స్పీకర్ నామినేషన్ ప్రక్రియ కోసం అసెంబ్లీకి వెళ్లారు. కాగా, గురువారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. శాసనసభ స్పీకర్ ఎన్నిక ప్రక్రియ ముగిసిన తర్వాత అసెంబ్లీ వాయిదా అనంతరం అసెంబ్లీలోనే సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం భేటీ కానుంది.

## ఖమ్మం జిల్లాల్లోనూ అవిశ్వాసం...

యదార్థవాది, ఖమ్మం, 13 డిసెంబర్: ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకుపై కాంగ్రెస్ పార్టీ కన్ను పడింది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో ఊహించని విధంగా పెను మార్పులు చోటుచేసుకుంటున్న పరిస్థితి సర్వసాధారణంగా మారింది. ఈ క్రమంలోనే తెలంగాణలోని 54 కార్పొరేషన్ చైర్మన్ పదవులకు కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో ఖమ్మం జిల్లాలోని రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ తో పాటు సుడా చైర్మన్ పదవులు కూడా రద్దయ్యాయి. అలాగే తాజాగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకుపై కూడా కాంగ్రెస్ పార్టీ కన్నేసినట్లు తెలుస్తోంది. కో ఆపరేటివ్ సొసైటీ పాలకవర్గం పదవీకాలం ఇంకా రెండు సంవత్సరాల పాటు ఉన్నప్పటికీ రాష్ట్రంలో అధికార మార్పిడి నేపథ్యంలో డీసీసీబీ పాలకవర్గంలో అవిశ్వాసం ప్రవేశపెట్టి పాలకవర్గాన్ని రద్దు చేయించే దిశగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. రాష్ట్ర మంత్రివర్గంలో అత్యంత కీలక పదవులు ఖమ్మం జిల్లాకు దక్కడంతో కేబినెట్ లో జిల్లా మంత్రులకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం ఖమ్మం జిల్లాకు చెందినవారే కావడంతో నామినేటెడ్ పదవులను తమ అనుయాయులకు ఇప్పించుకునే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నట్లు కనిపిస్తోంది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2020 మార్చి నెలలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గం ఏర్పడింది. చైర్మన్ గా కూరాకుల నాగభూషయ్య కొనసాగుతున్నారు. కాగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా పనిచేసిన పువ్వాడ అజయ్ కుమార్ కు అత్యంత సాన్నిహిత్యం నేపథ్యంలో కూరాకుల నాగభూషయ్యను డీసీసీబీ చైర్మన్ పదవి వరించింది. 2020లో ఏర్పడిన పాలకవర్గం నిబంధనల ప్రకారం 2025 వరకు కొనసాగే వీలుంది. కానీ పాలకవర్గం ఏర్పడిన మూడు సంవత్సరాల తర్వాత అవిశ్వాసం ప్రవేశపెట్టి పాలకవర్గాన్ని విచ్ఛిన్నం చేసే అవకాశం కూడా లేకపోలేదు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటైన కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గాన్ని అవిశ్వాసంతో పడగొట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బుధవారం జరగబోయే పాలకవర్గ సమావేశాన్ని ఇందుకు వేదికగా మలచుకున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. కూరాకుల నాగభూషయ్య నేతృత్వంలోని పాలకవర్గం ఏర్పడి మూడేళ్ల కాలం పూర్తవడంతో ఆ పాలకవర్గాన్ని అవిశ్వాసంతో కూలదోసేందుకు కాంగ్రెస్ అన్ని రకాలుగా సన్నాహాలు పూర్తి చేసినట్లు సమాచారం. ఇదే నిజమైతే పాలకవర్గ సమావేశం అవిశ్వాస తీర్మానానికి వేదిక కానుంది.



కాలిఫోర్నియా, డిసెంబర్ 13: అంతరిక్షంలో నీటిజాడ కోసం అన్వేషిస్తున్న ఖగోళ పరిశోధకులు ఓ ముందడుగు వేశారు. భూమిపై ఉన్న మహాసముద్రాలన్నింటి కంటే అతిభారీ వాటర్ రిజర్వాయర్‌నుగుర్తించారు. ఇది అంతరిక్షంలో క్వాసర్ అనే బ్లాక్‌హోల్ చుట్టూ తేలియాడుతున్నట్టు కనుగొన్నారు. ఇది భూమిపై ఉన్న మహాసముద్రాల్లోని నీటికంటే 140 ట్రిలియన్ల రెట్ల ద్రవ్యరాశిని కలిగి ఉన్నట్టు తేల్చారు.ఈ వాటర్ రిజర్వాయర్ భూమి నుంచి 12 బిలియన్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నందున టెలిస్కోప్‌తో చూడలేమని పేర్కొన్నారు. క్వాసర్ బ్లాక్‌హోల్ చుట్టూ ఉన్న భిన్నమైన వాతావరణమేఈ నీటిసృష్టికి కారణమని తేల్చారు.

## ఎస్ రాయవరంలో లోకేష్ పాదయాత్ర



యదార్థవాది, అనకాపల్లి, 13 డిసెంబర్: అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం లో పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం లో తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ యువ గళం పాదయాత్ర ప్రవేశించింది. క్రిష్ టౌన్ షిప్ లే ఔట్ లో ఉన్న అనిత స్వగృహం నుండి ప్రారంభం అయిన పాదయాత్ర లో భాగంగా సారిపల్లి పాలెం వద్ద మత్యకారుల తో సమావేశం అయ్యారు.వారి నుండి వినతిపత్రం తీసుకున్నారు. కొనవాని పాలెం గ్రామం వద్ద కాయిర్ ఇండస్ట్రీ ,విద్యార్థులు ,యాదవ సామాజిక వర్గం వారితో కాసేపు ముచ్చటించారు. అనంతరం అడ్డురోడ్డు ప్రారంభం లో తూర్పు కాపు సంక్షేమ సంఘం వారు వినతిపత్రం అందజేశారు. అడ్డురోడ్డు జంక్షన్ వద్ద ప్రజలు నారా లోకేష్ కు బ్రహ్మరథం పట్టారు. గజమాలతో స్వాగతం పలికారు. గీత కార్మికులతోనూ ,స్థానికుల తో మాట్లాడారు. భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలకు అభివాదం చేశారు.

## ఆగంతకుల వద్ద బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహా జారీ చేసిన పాస్‌లు



యదార్థవాది, న్యూఢిల్లీ, 13 డిసెంబర్: పార్లమెంట్‌లో భద్రతను ఉల్లంఘించి లోక్‌సభలోకి ప్రవేశించిన ఇద్ద రు ఆగంతకుల వద్ద ఉన్న పాస్‌లు బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహా జారీ చేసినట్లు భద్రతా సిబ్బంది గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆ బీజేపీ ఎంపీ ఎవరు? అన్న ప్రశ్నలు తలెత్తాయి. కర్ణాటకలోని మైసూర్‌కు చెందిన బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహా సంతకం చేసిన పాస్‌లను పోలీసులు కనుగొన్నారు. బుధవారం లోక్‌సభలోకి దూకి అలజడి సృష్టించిన ఇద్దరు వ్యక్తుల్లో ఒకరికి ఎంపీ ప్రతాప్ సింహా నియోజవర్గంతో సంబంధం ఉంటుందని అనుమానిస్తున్నారు. లోక్‌సభలో కలకలం సృష్టించిన ఆగంతకుల్లో ఒకడైన 35 ఏళ్ల డీ మనోరంజన్, బెంగళూరులోని మైసూర్ వివేకానంద విశ్వవిద్యాలయంలో బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌గా పోలీసులు గుర్తించారు. బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహా సంతకంతో కూడిన విజిటర్ పాస్‌ను అతడితోపాటు మరో చొరబాటుదారుడైన సాగర్ శర్మ ఎలా పొందారు అన్నదానిపై దర్యాప్తు చేస్తున్నారు.

## నాయకులపై పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

యదార్థవాది, రామాయంపేట, 13 డిసెంబర్: మెదక్ జిల్లా రామాయంపేటలో బిజెపి, బీఆర్ఎస్ నాయకులపై స్థానిక పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కొందరు చూడలేని బిజెపి, బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తూ ఆరు నెలల్లో ప్రభుత్వం కూలిపోతుందని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఖబడ్దార్ అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అమ్ముడు పోయే వాళ్ళు కాదని వారు హెచ్చరించారు.



యదార్థవాది, తిరుపతి, 13 డిసెంబర్: టీటీడీ స్థానికాలయాల్లో ధనుర్మాసం సందర్భంగా డిసెంబరు 17 నుండి జనవరి 14వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డిసెంబరు 16వ తేదీ రాత్రి 12.34 గంటలకు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 17 నుండి జనవరి 14వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 4 నుండి 6 గంటల వరకు సుప్రభాతం స్థానంలో ఏకాంతంగా తిరుప్పావై పారాయణం, భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. ఈ కారణంగా సుప్రభాతం సేవా టికెట్లు జారీ చేయరు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరడమైనది.

### తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో...

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా డిసెంబరు 17 నుండి జనవరి 14వ తేదీ వరకు భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. మొదటిరోజైన డిసెంబరు 17న సాయంత్రం ధనుర్మాసం గంట కారణంగా సహస్రదీపాలంకార సేవ రద్దయింది. ఆలయంలో నెల రోజుల పాటు ఉదయం 4.30 నుండి 6 గంటల వరకు ధనుర్మాసం గంట, ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. అదేవిధంగా, తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉదయం 4 నుండి 5.30 గంటల వరకు సుప్రభాతం స్థానంలో తిరుప్పావై పారాయణం, భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. తిరుపతిలోని శ్రీ కోదండరామాలయంలో ఉదయం 4 నుండి 5 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, ఉదయం 5.30 నుండి 8 గంటల వరకు భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు.

## వైసీపీలో క్లియరెన్స్ సేల్

యదార్థవాది, విజయవాడ, 13 డిసెంబర్: అధికారం పోవడం ఖాయమని తేలడంతో కేబినెట్ సమావేశాల్లో భూములను హోల్ సేల్‌గా క్లియరెన్స్ సేల్ మొదలు పెట్టారని ఏపీ సర్కార్‌పై జనసేన నేత నాదెండ్ల మనోహర్ తీవ్ర విమర్శలు చేశారు. గత నవంబర్ మూడో తేదీన జరిగిన కేబినెట్ భేటీలో కొన్ని కంపెనీలకు విచిత్రమైన ప్యాకేజీలు ప్రకటించాన్నారు. దుకాణం మూసేసే ముందు క్లియరెన్స్ సేల్స్ పెట్టినట్టు.. వైఎస్ జగన్ కూడా అదే విధంగా వ్యవహరిస్తున్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాల పేరుతో జగన్ క్లియరెన్స్ సేల్స్ మొదలు పెట్టారని విమర్శలు గుప్పించారు. కృష్ణపట్నం అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్టును మేం కట్టలేమని అనిల్ అంబానీకి చెందిన రిలయెన్స్ సంస్థ ప్రతినిధులు లేఖ రాశారు. 2600 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పజెప్పేస్తామని అనిల్ అంబానీ సంస్థ చెప్పేసింది. కానీ, సడెన్‌గా అదే అనిల్ అంబానీ సంస్థకు ఆ భూములని కట్టబెట్టారు. ఏం క్విడ్ ప్రో కో జరిగిందని ఈ భూములను తిరిగి అనిల్ అంబానీకి కట్టబెట్టారని నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. నియోజన్ ప్రాపర్టీ సంస్థ అపెరల్ పార్కు ఏర్పాటు చేస్తామంటే సుమారు 300 ఎకరాల్లో వైఎస్ హయాంలో భూములు కేటాయించారని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ భూములు తిరిగి ఇచ్చేయమని వైఎస్ జగన్ వెంటపడ్డారు.. వాళ్లు కోర్టుకెళ్లారు. అపెరల్ పార్క్‌గా కాకుండా ఇతర జనరల్ ఇంజనీరింగ్ అవసరాల కోసం కేటాయించాలని అదే సంస్థ కోరింది. అపెరల్ పార్క్ అయితే చాలా మంది మహిళలకు ఉపాధి లభించేది. జనరల్ ఇంజనీరింగ్ అనే పేరుతో భూములు కేటాయించడం వల్ల ఉపాధి అవకాశాలు చాలా వరకు తగ్గుతాయన్నారు. కానీ, జగన్ అవేవీ పట్టించుకోకుండా భూములను కట్టబెట్టేసేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎస్ఐపీసీ ఒప్పుకోకున్నా.. తిరస్కరించినా.. సీఎం నేతృత్వంలోని ఎస్ఐపీబీ మాత్రం ఆమోదించిందన్నారు. అప్పటి భూమి విలువ ఎంతుంది..? ఇప్పుడు భూముల విలువ ఎంతుంది..? ఈ రెండు సంస్థలకు భూములను అప్పగిస్తూ సేల్ డీడ్ చేయడం వెనుకున్న మతలబేంటీ..? అని నిలదీశారు.. ఇదే సమయంలో మేం ప్రభుత్వంలోకి రాగానే వీటిని పరిశీలిస్తాం అని ప్రకటించారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని సీఎం వైఎస్ జగన్ చెప్పుకుంటూ వచ్చారు. పరిశ్రమల కోసం వైఎస్ నాడు ఎస్ఈజెడ్ లు ఏర్పాటు చేశారు. పెట్టుబడులను వైఎస్సార్ ప్రోత్సహించారు. కానీ, వైఎస్ తనయుడైన జగన్ ఆ భూముల విషయంలో కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

## "రేషన్" ప్రహసనం చేస్తే చర్య తప్పదు

### పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్

యదార్థవాది, రంగా రెడ్డి , 13 డిసెంబర్: ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రతిష్టాత్మక మైనదని దీన్ని ప్రహసనం చేసే వాళ్ల పై చర్యలు తీసుకోవడమే గాక, జైలు కు పంపడం ఖాయం ఖాయం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్మాచన రఘునందన్ స్పష్టం చేశారు.బుధవారం నాడు ఆయన ఆమన గల్లు పౌర సరఫరాల సంస్థ గిడ్డంగి ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..చౌక దుకాణాల్లో అవకతవకలుఉంటే, డీలర్ షిప్ రద్దు కు సిఫారసు చేస్తానన్నారు.రేషన్ డీలర్లు కొందరు గిడ్డంగి పై ఫిర్యాదు చేసిన దరిమిలా..లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ లోఎటువంటి, అవకతవకలు,అక్రమాలు లేకుండా నిర్వహించాలన్నారు.ఉదాసీనత జాప్యం,అలసత్వం,ఇవేవీ క్షమార్హం కావని హెచ్చరించారు.గిడ్డంగి లో ఎలక్ట్రానిక్ తూకం యంత్రం ను ఉపయోగించకుండా నేరుగా ఎందుకు పంపుతున్నారు అని గిడ్డంగి బాధ్యులను ప్రశ్నించారు.అక్కడ ఉన్న కొందరు డీలర్ ల కు రఘునందన్ పలు సూచనలు, హెచ్చరికలు చేశారు.రేషన్ దుకాణాల ను ఇష్టా రాజ్యంగా నిర్వహిస్తే కేసులు నమోదు చేయడం ఖాయం అని రఘునందన్ స్పష్టం చేశారు.13 రోజులు ఐనా ఇంకా కొన్ని రేషన్ దుకాణాల కు బియ్యం చేరకపోవడం పై కారణం వివరించాలని గిడ్డంగి బాధ్యులను నిలదీశారు.

అంచనా వేయడంలో, ఏర్పాట్లవిషయంలోనూ తప్పుగా నిర్వహించడంపై ప్రతిపక్షాలు కేరళ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. తాజాగా తిరువనంతపురంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. శబరిమలలో సరైన సౌకర్యాలు కల్పించడంలోరాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని ఆరోపిస్తూ బీజేపీ ఆందోళనకు దిగింది. రోజుకు శబరిమలకు లక్ష మంది భక్తులు చేరుకుంటుండటం. సరైన సౌకర్యాలు కల్పించడం లేదని బీజేపీ ఆరోపిస్తుంది. కిలోమీటర్ల వాహనాలు నిలిచిపోయాయి. బీజేపీ శ్రేణులపై వాటర్ క్యానన్లతో అడ్డుకుంటున్నారు. స్వామి వారి దర్శనం కోసం వచ్చిన కొందరు భక్తులు అయ్యప్పను దర్శించుకోకుండానే వెను దిరుగుతున్నారు. రద్దీకితగిన ఏర్పాట్లు చేయలేదని బీజేపీ చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో పోలీసులకు, బీజేపీ శ్రేణులకు మధ్య వాగ్వాదం జరగగా బీజేపీ నేతలను అడ్డుకునేం దుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు.కాగా.. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రభుత్వం తోసిపుచ్చింది. ఆలయంలో రద్దీని నియంత్రించడానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటున్నారని దేవదాయ శాఖ మంత్రి కె.రాధాకృష్ణన్ తెలిపారు.నిర్దేశిత ప్రవేశ మార్గాలు కాకుండా వివిధ ప్రాంతాల గుండా భక్తులు కొండపైకి



ఎక్కుతున్నారు. యాత్రికులను వెంబడించి పట్టుకోలేమనీ, కానీ ఇప్పుడు పరిస్థితులు అదుపులోకి వచ్చాయన్నారు. ఈఅంశాన్ని రాజకీయం చేయవద్దనీ, పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడానికి సహకరించాలని ప్రభుత్వం ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేసింది.కొట్టాయం – శబరిమల సన్నాహాలకు డబ్బు అడ్డంకి కాదని,యాత్రకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. అలాగే శబరిమల అభివృద్ధికి 220 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. రోజుకు 1.20 లక్షలమంది భక్తులు దర్శించు కుంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారటు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్న దృష్ట్యా.. దర్శన సమయాన్ని మరో గంట పెంచాలని అధికారులు నిర్ణయించారు.

## ఇప్పుడు ఆట మొదలు

యదార్థవాది, హైదరాబాద్, 13 డిసెంబర్: బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్. తెలంగాణ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. లెక్కలు వేసుకుని హామీలు ఇస్తారా ? హామీలు ఇచ్చి లెక్కలు వేసుకుంటారా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు చాలా ఉన్నాయన్న ఆయన, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఆ బరువు వాళ్లకు తెలియాలన్నారు. కాంగ్రెస్ పాలకులకు అసలు ఆట ఇప్పుడుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలు ఇచ్చి, ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. శాసనసభ ఆవరణలో మీడియాతో చిట్‌చాట్ చేసిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏనాడూ పద్దులపై చర్చ జరగలేదన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి మాకు అప్పగించారంటూ....కొత్త కథలు చెప్తారని అన్నారు. తాము ఏటా పద్దులపై శ్వేతపత్రం విడుదల చేశామన్నారు కేటీఆర్. ప్రతి ఏడాది కాగ్ నివేదికలు ఇస్తున్నారని.. ఆడిట్ లెక్కలు తీస్తున్నారని స్పష్టం చేశారు. ఓ ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో 45వేల ఉద్యోగాలిస్తామన్నారని, అన్ని ఉద్యోగాలు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తే స్పష్టత ఇవ్వడం లేదని తెలిపారు.



### రెండు గ్యారంటీ అమలు

కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేసి రాష్ట్రాన్ని సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీల్లోని రెండు పథకాలైన మహాలక్ష్మి, చేయూత పథకాల్ని ప్రారంభించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచింది కాంగ్రెస్. ఆర్టీసీ బస్సుల్లో సోమవారం రికార్డు స్థాయిలో ప్రయాణికుల రాకపోకలు సాగించారు. 50 లక్షల మందికి పైగా బస్సుల్లో ప్రయాణించినట్లు ఆర్టీసీ అధికారులు వివరించారు. ఆదివారం సుమారు 41 లక్షలున్న ఈ సంఖ్య, సోమవారానికి మరో 9 లక్షలు పెరిగింది. ఉచిత ప్రయాణం అందుబాటులోకి రావడం.. కార్తిక మాసం ఆఖరి సోమవారం కావడంతో మహిళలు రికార్డు స్థాయిలో బస్సుల్లో ప్రయాణాలు చేశారు. ఈ రద్దీని ముందే ఊహించిన ఆర్టీసీ ఉన్నతాధికారులు రెగ్యులర్‌తో పాటు స్పేర్ బస్సులను నడిపించగా డ్రైవర్లు, కండక్టర్లు వారాంతపు సెలవు తీసుకోకుండా విధులు నిర్వహించారు.

### కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతీ నెలా రూ.2,500 నగదు, పేద మహిళలకు కేవలం 500కే వంట గ్యాస్ సిలిండర్ కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. రైతు భరోసా కింద ప్రతిఏటా రైతులతో సహా కౌలు రైతుకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలు, భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని చెప్పింది. వరికి మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని తెలిపింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింది ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పింది. గృహజ్యోతి పథకం కింద పథకం కింద పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వనుంది. చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల ఆరోగ్య బీమా, చేయూత కింద నెలకు రూ.4 వేల పింఛన్ ఇస్తామని ప్రకటించింది కాంగ్రెస్. యువ వికాసం కింద కళాశాల విద్యార్థుల కోచింగ్ ఫీజు కోసం రూ.5 లక్షల వరకు సాయం అందిస్తామని, ఇచ్చిన హామీలన్నీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పింది.

## జిల్లా స్థాయి భగవద్గీత పోటీలలో కోరుట్ల విద్యార్థి

### శ్రీరాం కి ప్రథమ బహుమతి

యదార్థవాది, జగిత్యాల, 13 డిసెంబర్: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ జగిత్యాల జిల్లా స్థాయిలో గీతా జయంతి మహోత్సవాలను పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని గీతా భవనము లో శ్రీమద్భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించగా కోరుట్ల పట్టణానికి చెందిన ఆమేటి శ్రీరాం ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నాడు. శ్రీరాం ఆమేటి సురేష్ – వనమాల ల పుత్రుడు. స్థానిక సిద్ధార్థ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్నాడు.శ్రీరాం భగవద్గీత లోని 700 శ్లోకాలను మొత్తం కంఠస్థం చేశాడు. శ్రీ రాం ప్రదర్శించిన అద్భుతమైన ప్రతిభను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ క్రిష్ణమూర్తి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మంచాల జగన్, న్యాయ నిర్ణేతలు గుడికందుల వెంకన్న, పాంపట్టి రవీందర్, తవుటు రాంచంద్రం, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు దగ్గరవుతున్న మజ్లీస్

యదార్థవాది, హైదరాబాద్, 13 డిసెంబర్: మజ్లిస్ ఎమ్మెల్యేలు ఏడుగురు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యారు. సెక్రటేరియట్‌కు అక్బరుద్దీన్ సారథ్యంలో వచ్చిన ఎమ్మెల్యేలు.. పలు అంశాలపై చర్చించారు. పాతబస్తీ, మూసీ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించినట్లుగా చెబుతున్నారు. రేవంత్ రెడ్డితో సమావేశానికి వచ్చే ముందు ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించారు.ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ను ప్రభుత్వం ఎంపిక చేసుకోవడంపై విమర్శలు వచ్చాయి. ఇతర సీనియర్లు ఉన్నప్పటికీ ఆయననే ఎంపిక చేసుకున్నారని బీజేపీ నేతలు విమర్శించారు. అయితే ఇతర సీనియర్లు ఉన్నారు కానీ వారు పార్టీలు మారిన రికార్డు ఉన్న వారని అందుకే.. ఒకే పార్టీ నుంచి వరుసగా గెలుస్తూ వస్తున్న అక్బరుద్దీన్ ను ఎంపిక చేశామని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కానీ కాంగ్రెస్ పార్టీకి బొటాబొటి మెజార్టీ ఉండటం వల్ల మజ్లిస్ తో సన్నిహిత సంబంధాల కోసం ప్రయత్నిస్తున్నారని బీజేపీ ఆరోపించింది. కారణం ఏమైనప్పటికీ అక్బరుద్దీన్ రెండు, మూడు రోజుల్లోనే తన ఎమ్మెల్యేలందరితో కలిసి రేవంత్ రెడ్డితో సమావేశం కావడం రాజకీయవర్గాలను కూడా ఆశ్చర్య పరుస్తోంది. కాంగ్రెస్ పార్టీతో చాలా కాలంగా మజ్లిస్ విభేదిస్తోంది. జాతీయ రాజకీయాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం ప్రయత్నిస్తోంది. పలు రాష్ట్రాల్లో ముస్లిం అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా ముస్లిం ఓట్లను చీల్చి.. కాంగ్రెస్ ఓటమికి కారణం అవుతోంది. తెలంగాణలోనూ కాంగ్రెస్ కు వ్యతిరేకంగా మజ్లిస్ రాజకీయం చేసింది. బీఆర్ఎస్ పార్టీకి బహిరంగంగా మద్దతు తెలిపింది. మజ్లిస్ కేవలం తొమ్మిది స్థానాల్లో మాత్రమే పోటీ చేసింది. మిగతా అన్ని చోట్ల బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చింది.

గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్ ఎక్కువ స్థానాలు సాధించడానికి మజ్లిస్ మద్దతు కూడా ఓ కారణం అని భావిస్తున్నారు. అయితే మజ్లిస్ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో సన్నిహితంగా ఉంటుంది. అధికార పార్టీలతో గొడవలు పెట్టుకోవాలనుకోదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పాత విషయాలు మర్చిపోయి.. మళ్లీ కాంగ్రెస్ కు దగ్గరవుతున్న సూచనలు కనిపిస్తున్నాయంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి సాధారణ మెజార్టీ కంటే.. మూడు సీట్లే ఎక్కువగా ఉన్నాయి. అందుకే మజ్లిస్ కు చెందిన ఏడుగురు బలం కలిసి వస్తుందని అంచనా వేస్తున్నారు. నేరుగా మద్దతు ఇవ్వకపోయినా ప్రభుత్వం వైపు ఉంటారన్న సందేశం పంపితే చాలన్నట్లుగా కాంగ్రెస్ భావిస్తోంది.

నమోదైంది. శామిర్‌పేట్ పోలీ స్టేషన్‌లో ఎస్సీ,ఎస్టీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు. గంగా



రా మ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు రిజిస్టర్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. గిరిజనులకు చెందిన భూమిని తమ పేరుమీద బలవంతంగా రాయించుకునేందుకు ప్రయత్నం చేసిన మల్లారెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. అలాగే ఈ వ్యవహారానికి సహకరించిన శామీర్‌పేట్ తహశీల్దార్ పై సైతం కేసు నమోదు అయ్యినట్లు పోలీసులు పేర్కొన్నారు.గతంలోనూ మల్లారెడ్డిపై పలు కేసులు నమోదయ్యాయి. భూ కబ్జాకు సంబంధించి బాధితురాలు ఫిబ్ర వరిలో కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. మల్లారెడ్డికి చెందిన రెండు ఆస్పత్రులమధ్యలో ఉన్న భూమిని కబ్జా చేసేందుకు యత్నించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇతరుల భూమిని ఆక్రమించడమే కాకుండా వాటికి నకిలీ పత్రాలు సృష్టించి మంత్రి, తమ ల్యాండ్‌లోకి తమనే అడుగుపెట్టనివ్వకుండా అడ్డుకున్నారని ఆరోపణలు ఉన్నాయి.

## గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో అధికారులు పనిచేయాలి

యదార్థవాది, ఖానాపూర్, 13 డిసెంబర్: ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సూచించారు బుధవారం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు గ్రామాలలో నెలకొన్న ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు అలాగే వెదురు కొరకు కానీ మేకలు గొర్ల కపర్లు గాని అటవీ ప్రాంతాలకు వెళితే ఎటువంటి దాడులకు పాల్పడవద్దని అటవీ అధికారులకు సూచించారు అలాగే గ్రామాల్లో పెండింగ్లో ఉన్న సిసి రోడ్ల పనుల ఉంటే వాటిని త్వరిత గతిన పూర్తి చేస్తామన్నారు కడెం ప్రాజెక్టు సమస్యలపై పూర్తి నివేదికలు తయారు చేసి తమకు ఇవ్వాలని సంబంధిత ప్రాజెక్ట్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు గ్రామాల అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలెగ్జాండర్ ఎమ్మార్వో రాజేశ్వరి మండల ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం మెషిన్లకు ఆధార్ లింక్, బయోమెట్రిక్ అనుసంధానం చేయాలి

### బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ కోవూరి



యదార్థవాది, న్యూఢిల్లీ, 13 డిసెంబర్: ఈవీఎం మెషిన్లకు ఆధార్ లింక్,బయోమెట్రిక్ అనుసంధానం చేయాలని ఆశ్రయిం చిన బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్. జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ డిమాండ్ చేసారు. ఈ మేరకు బుదవారం భారత ఎన్నికల కమిషన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడే ప్రజా పరిపాలనలో భాగంగా నిర్వహించే ఎన్నికలను ఈవీఎం మెషిన్లకు ఆధార్ లింక్ మరియు బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానం చేసి నిర్వర్తిస్తే ఎన్నికల విధానంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత మన అందరిదని అందులో భాగంగా భారత ఎన్నికల కమిషన్ ఇట్టి విషయంలో చిత్తశుద్ధి వహించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ముందు ముం దు జరగబోయే ఎన్నికల్లో ఈవీఎం మెషిన్లకు ఆధార్ లింక్ మరియు బయోమెట్రిక్ మిషన్ ను అనుసంధానం చేసి నిర్వహించాలని భారత ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ బీసీవై పార్టీ నాయకులు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 18న హైదరాబాద్‌కు రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి భాగం)

రోజుల విడిది అనంతరం ఆమె ఈ నెల 23న తిరుగు ప్రయాణమవుతారు. ఈ సందర్భంగా తగిన భద్రత, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సీఎస్ శాంతికుమారి సూచించారు. ఆరోగ్య, రోడ్లు భవనాలు, మున్సిపల్, విద్యుత్, సంబంధిత శాఖలు కూడా బ్లూ బుక్ ప్రకారం ఫూల్‌ప్రూఫ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డీజీపీ రవి గుప్తా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, జీఏడీ కార్యదర్శి శేషాద్రి, వైద్యఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, సీనియర్ పోలీసు అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



**యదార్థవాది, జగిత్యాల, 13 డిసెంబర్:** జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం నూకపెల్లి గ్రామ శివారు జగిత్యాల - కరీంనగర్ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. నూక పెల్లి శివారులోని డాక్టర్ వీఆర్కే కళాశాల సమీపంలోని హనుమాన్ దేవాలయం ముందు బైకు వెళుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం వచ్చి ఢీకొనడంతో ఘటన స్థలంలోనే తల పగిలి మృతి చెందాడు. దీంతో సమాచారం అందుకున్న మల్యాల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడు కొడిమ్యాల మండలం డబ్బు తిమ్మయ్య పల్లికి చెందిన భూమాచారిగా గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## అనంత లో కేంద్ర అధికార బృందం పర్యటన

### జిల్లాలో కరవు పరిస్థితిపై పరిశీలన

**యదార్థవాది, అనంతపురం, 13 డిసెంబర్:** అనంతపురం జిల్లాలో కేంద్ర బృందం కరువు పరిస్థితిపై పరిశీలన చేస్తోంది. రూరల్ పరిధిలోని కందుకూరు గ్రామంలో, ఆత్మకూరు మండలం తలపూరు గ్రామంలో ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సభ్యులు పర్యటించి కరువు పరిస్థితిపై పరిశీలన చేశారు. ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం లీడర్ పంకజ్ యాదవ్, ఐ.ఏ.ఎస్. (జాయింట్ సెక్రెటరీ, డి.ఏ.ఎఫ్.డబ్ల్యూ), జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సభ్యులు .పొన్నుస్వామి, మహేష్ కుమార్, కైలాష్ శంక్ల, తదితరులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ముందుగా అనంతపురం రూరల్ పరిధిలోని కందుకూరు గ్రామంలో రైతు ఏ.నారాయణప్పకు చెందిన కంది పంటను పరిశీలించి రైతులతో సమావేశం నిర్వహించారు.

అక్కడ రైతులు అల్లు నారాయణప్ప, చిన్న వెంకటప్ప తదితరులతో ఏ ఏ పంటలు సాగు చేశారు, ఎంత నష్టం వాటిల్లింది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించగా, కందుకూరుకు చెందిన ఏ.రామలింగయ్య, చియ్యేడు గ్రామానికి చెందిన పి.రవీంద్ర రెడ్డి, రామకృష్ణ, బండిల గ్రామానికి చెందిన త్రిలోక్ నాయుడు, నరసమ్మ అనే రైతులు పంట సాగు, పంట ఖర్చు, నష్టం వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి శాఖ పరిధిలోని నివేదికలను తెలిపారు. తదనంతరం ఆత్మకూరు మండలం తలపూరు గ్రామంలో కంది పంట నష్టం వివరాలను ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సభ్యులు పరిశీలించారు.

## గ్యాస్ కంపెనీల దగ్గర మహిళల క్యూ

**యదార్థవాది, హైదరాబాద్, 13 డిసెంబర్:** హైదరాబాద్ లోని గ్యాస్ ఏజెన్సీల వద్ద జనం బారులు తీరుతున్నారు. సిలిండర్ రూ.500కే అందిస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించడంతో సబ్సిడీ సిలిండర్ కోసం ఏజెన్సీల వద్ద బారులు తీరుతున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ఇటీవలే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.అయితే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ లను అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీనిచ్చింది.ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 9న సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారంటీ లను ప్రారంభించారు.అందులో ఒకటి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం మరియు ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు....ఈ రెండు పథకాలను రేవంత్ రెడ్డి ఇటీవలే ప్రారంభించారు.మిగిలిన నాలుగు గ్యారెంటీల్లో మరో కీలకమైన గ్యారంటీ రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పథకం ఎన్నికల ప్రచారంలో ఈ స్కీం ను కాంగ్రెస్ నేతలు బాగా వాడుకున్నారు. అధికారంలోకి రాగానే ఈ స్కీం అమలు చేస్తామని అభయం ఇచ్చారు. అనుకున్నట్టుగానే కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ప్రజల దృష్టి మరీ ముఖ్యంగా మహిళల దృష్టి అంతా ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ల పై పడింది.

ఈ క్రమంలోనే ఎలాగైనా సిలిండర్ దక్కించుకోవాలని హైదరాబాద్ ఎల్పీజీ పంపిణీ కేంద్రాలకు ప్రజలు క్యూలు కడుతున్నారు.హైదరాబాద్ నగరంలోని ముషీరాబాద్, భవాని నగర్,సంతోష్ నగర్, టోలిచౌకి, అల్వాల్, సనత్ నగర్,మలక్ పేట్ సహా నగరంలోని అనేక ప్రాంతాల ప్రజలు ఈకేవైసీల కోసం ఏజెన్సీల వద్ద బారులు తీరారు. ఇదిలా ఉంటే ఏజెన్సీల సిబ్బంది మాత్రం మహాలక్ష్మి పథకానికి ఈ కేవైసికి సంబంధం లేదని,ముమ్మందు అవసరాలకు ఈకేవైసి చేయించడం మంచిదేనని చెబుతున్నారు. ఇటు హైదరాబాద్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం,మెదక్ జిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

ఎన్నికల ఫలితాలకు ముందు తిరుమల శ్రీవారిని రేవంత్ దర్శించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు సీఎం హోదాలో విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోనున్నారు. అదే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌తో కూడా సీఎం రేవంత్ సమావేశం అవుతారని తెలుస్తోంది. విభజన చట్టంలోని కీలక అంశాలపై వారు చర్చించనున్నట్లు తెలిసింది. అయితే సీఎం ఏపీ పర్యటనపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పుడు హైదరాబాద్ పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా ఉంటుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, వచ్చే జూన్ నెలతో హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగే గడువు ముగియనుంది. అదే విధంగా నీటి వివాదాలు, పెండింగ్ లో ఉన్న విభజన అంశాలు ఉన్నాయి. ఒకవేళ ఇద్దరు



ముఖ్యమంత్రుల భేటీ జరిగితే ఈ అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. తాము ఏపీ ప్రభుత్వంతో మంచి సంబంధాలనే కోరుకుంటున్నట్లుగా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి ఏపీ పర్యటనపై ఆసక్తి నెలకొంది.

## బెల్టు షాపుల మూసివేత దిశగా అడుగులు

**యదార్థవాది, హైదరాబాద్, 13 డిసెంబర్:** గ్రామాల్లోని బెల్ట్ షాపులతో యువత మద్యానికి బానిస అవుతుందని తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోబోతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బెల్ట్ షాపుల మూసివేతకు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రౌండ్ వర్క్ చేస్తున్నారని టాక్. బెల్ట్ షాపులను క్లోజ్ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం విషయం తెలిసిందే. హామీ ఇచ్చిన విధంగా అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో బెల్ట్ షాపులను క్లోజ్ చేసేందుకు సర్కారు కసరత్తు ప్రారంభించినట్లు విశ్వసనీయ సమాచారం.



తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 2 వేల 620 వైన్ షాపులు ఉన్నాయి. వైన్స్ షాపులకు అనుబంధంగా గ్రామాల్లో లక్షకు పైగా బెల్ట్ షాపులు ఉన్నాయి. తెలంగాణలో మొత్తం12 వేల 769 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఒక్కో గ్రామంలో 6 నుంచి 10కి పైగా బెల్ట్ షాపులు ఉన్నట్లు అంచనా. ఈ లెక్కన చూసినట్లైతే.. రాష్ట్రంలో లక్ష 10 వేలకు పైగా మందు షాపులు ఉన్నాయి. అయితే బెల్ట్ షాపులు క్లోజ్ చేయకుంటే వారిపై కేసులు పెట్టేలా ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తుందట. లిక్కర్ అమ్మకం ద్వారా ప్రభుత్వానికి సంవత్సరం రూ.36 వేల కోట్ల ఆదాయం వస్తుంది. రీసెంట్‌గా ఎన్నికల కోడ్ వల్ల బెల్టుషాపులు బంద్ చేశారు. కొత్త లైసెన్స్‌ల వ్యాపారం డిసెంబర్1 నుంచి స్టార్ట్ అయ్యింది. ఎన్నికల అనంతరం మళ్లీ కొత్తగా బెల్టుషాపులతో అగ్రిమెంట్లు జరుగుతున్నాయి. హోల్ సేల్, రిటైల్ పేరుతో రెండు రకాల లిక్కర్ దందా నడుస్తుంది. కాగా గ్రామాల్లో బెల్టుషాపులు తీసేస్తే ప్రభుత్వానికి ఏటా సుమారు రూ.16 వేల కోట్ల ఆదాయం తగ్గవచ్చని ఎక్సైజ్ శాఖ అంచానా వేస్తుంది.

## రాజధాని తరలింపు లేదు

### కోర్టుకు చెప్పిన సర్కార్

**యదార్థవాది, విశాఖపట్టణం, 13 డిసెంబర్:** విశాఖను ఏపీ ప్రభుత్వం పాలన రాజధానిగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే విశాఖ నుంచి సీఎం జగన్ పాలన చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు విశాఖలో సీఎం క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాలను అమరావతి నుంచి విశాఖకు తరలించేందుకు అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే విశాఖలో పలు కార్యాలయాలను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.అమరావతి ప్రాంతానికి చెందిన కొందరు పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. సీఎం క్యాంపు కార్యాలయం ముసుగులో విశాఖకు రాజధానిని తరలిస్తున్నారని పిటిషన్ దాఖలు చేశారు. రోస్టర్ ప్రకారం ఈ పిటిషన్ సోమవారం హైకోర్టు బెంచ్ ముందుకు వెళ్లింది. దీంతో హైకోర్టు న్యాయమూర్తి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన తర్వాతే రాజధాని తరలింపుపై పూర్తి స్థాయి ఆదేశాలు వెల్లడిస్తామని ప్రభుత్వ న్యాయవాదికి న్యాయమూర్తి తెలిపారు. అయితే ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ఇందుకు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మధ్యంతర పిటిషన్ వేసుకోవచ్చని సూచించారు. రాజధాని వ్యవహారాలను విచారించే త్రిసభ్య ధర్మాసనం లేదా పాలనాపరంగా ఏం చేయాలనే అంశంపై ప్రభుత్వమే ఆలోచించుకోవాలని పేర్కొంది. ఒక వేళ త్రిసభ్య ధర్మాసనం ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోతే తామే విచారిస్తామని హైకోర్టు న్యాయమూర్తి తెలిపారు. దీనికి ప్రభుత్వ ప్రభుత్వ న్యాయవాది ఓకే తెలిపారు. త్రిసభ్య ధర్మాసనం తీర్పు వచ్చేలోపే కార్యాలయాలు తరలిస్తే పరిస్థితేంటని, అలా జరగకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టు దృష్టికి పిటిషనర్ల తరపు న్యాయవాది ఉన్నం మురళీధర్ తీసుకెళ్లారు. అయితే ఇందుకు ప్రభుత్వ న్యాయవాది బదులిస్తూ.. ఇప్పటికిప్పుడు కార్యాలయాల తరలింపు ఉండదని, అది సుదీర్ఘ ప్రక్రియ అని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇలానే చెప్పి కార్యాలయాల తరలింపునకు అంతర్గంగా ఏర్పాట్లు చేస్తోందని మురళీధర్ కోర్టుకు తెలిపారు. దీంతో రాజధాని, కార్యాలయాలు తరలించకుండా ప్రభుత్వం నుంచి ఆదేశాలు తీసుకోవాలని ప్రభుత్వ న్యాయవాదిని హైకోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. అలాగే కేసు విచారణను రేపటికి వాయిదా వేశారు.

## 10 మంది మంత్రులు ఔటేనా

**యదార్థవాది,విజయవాడ, 13 డిసెంబర్:** వై నాట్ 175 అన్న వైసీపీ.. ఉన్న కాండిడేట్లను మార్చుకుంటూ వెళుతోంది. సోమవారం ఒకేసారి 11మంది ఇన్‌చార్జులను మార్చేసిన పార్టీ మరి కొంత మంది రెడీగా ఉండాలని సిగ్నల్ పంపేసింది. లేటెస్ట్ బజ్ ఏంటంటే.. కనీసం సగం మంది మంత్రులు, మాజీ మంత్రులకు టికెట్లు నిరాకరిస్తున్నారు. అవును ఇది నిజమే. జనంలో బాగా పాపులర్ అయిన మంత్రులను పక్కన పెట్టడమే కాదు.. కొంతమంది సీనియర్ మంత్రులను ఎంపీ స్థానాలకు పంపిసున్నారు. వైసీపీ క్యాంప్ నుంచి అందుతున్న లేటెస్ట్ సమాచారం ఏంటంటే.. అంబటి, రోజా, ఉషశ్రీ చరణ్, గుమ్మనూరు జయరాం, నారాయణ స్వామి, చెల్లుబోయిన, జోగి రమేష్, విడదల రజని, అంజాద్ భాషా, పినిపె విశ్వరూప్ మొత్తం 10మంది మంత్రులకు టికెట్లే లేవని చెబుతున్నారు. మరి కొంతమంది ఈ లిస్టులో చేరవచ్చు కూడా. 11మంది ఇన్ చార్జులను మారుస్తూ సోమవారం బయటకొచ్చిన లిస్టు జస్ట్ శాంపిల్ మాత్రమే. గెలుపే లక్ష్యంగా అని ఆల్రెడీ చెప్పేశారు కాబట్టి.. మంత్రుల స్థానాల మార్పునకు కూడా కారణం అదే అనుకోవాలి. ఏకంగా 65సీట్లలో మార్పులు చేర్పులు, తొలగింపులు జరుగుతుండటంతో మంత్రులు సైతం పక్కకు తొలగాల్సి వస్తోంది. అంబటి రాంబాబు వైసీపీకి పేరున్న ఫేస్. ప్రత్యర్థులపై మాటలతో దాడి చేసే ఈ మంత్రి సొంత జిల్లాలో మాత్రం వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. సత్తెనపల్లిలో అనేక సందర్భాల్లో ప్రజలు నేరుగా ఎదురుతిరిగిన సంఘటనలు ఉన్నాయి. వైఎస్‌కు ముఖ్య అనుచరుడిగా ఉండటం.. మొదట్లోనే కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చేసి జగన్ తో నడవడం, పార్టీ పట్ల విధేయత అనేవి ఆయనకు మంత్రి పదవిని తెచ్చాయి తప్ప.. జిల్లా అంతటిని నడిపించగల సమర్థత వల్ల కాదు. మీడియాలో పాపులర్ అయిన ఆయన సొంత జనాలకు ఆకట్టుకోవడంలో విఫలమయ్యారు. ఇది గుర్తించే పక్కన పెడుతున్నారని, ఈ విషయం ఆయనకు చెప్పేయడం.. అంబటి ఒప్పుకోవడం కూడా జరిగిందని టాక్ఎంతో కాలంగా పార్టీతో ఉన్న రోజాకు మొదటి విడతలో మంత్రిపదవి రాకపోవడంతో.. ఆమెకున్న పాపులారిటీ దృష్ట్యా రెండోసారి ఇచ్చారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా పాపులర్ అయిన రోజా.. సొంత నియోజకవర్గంలో మాత్రం ప్రజలకు దూరంఅయ్యారు. స్థానిక రాజకీయాలు కూడా అందుకు కారణం. లోకల్ లీడర్లంతా ఎదురుతిరగడంతో ఆమెకు తీవ్రంగా ఎదురుగాలి ఉంది. అయితే ఈ విషయంలో రోజాను ఇంకా కన్విన్స్ చేయలేదు. వైసీపీలో మరో పాపులర్ మంత్రి విడదల రజని. అనూహ్యంగా పార్టీ టికెట్ దక్కించుకుని తొలివిడతే మంత్రి కూడా అయిపోయిన ఆమె సొంత నియోజకవర్గంలో మాత్రం సమన్వయం చేసుకోలేకపోయారు. స్థానిక నాయకులు ఎవ్వరూ ఆమెను యాక్సెప్ట్ చేయడం లేదు. దీంతో గుంటూరుకు తీసుకొచ్చినప్పటికీ అది కూడా తాత్కాలికమే అన్నమాట పార్టీ క్యాంపులో వినిపిస్తోంది. చెల్లుబోయిన శ్రీనివాస్ కు ఈసారి సుభాష్ చంద్రబోస్ నుంచి గట్టి పోటీ వస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో తనకే టికెట్ కావాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దీంతో రాజమండ్రి ఎంపీగా చెల్లుబోయిన ను పంపాలని అనుకుంటున్నారు. ఉషశ్రీ చరణ్ తో పార్టీకి చాలా సమస్యలు వచ్చాయి. లోకల్ లీడర్లతో సయోధ్య కుదరకపోవడం తోపాటు.. భూ ఆక్రమణ ఆరోపణలు పార్టీని ఇబ్బంది పెట్టాయి. కాబట్టి ఆమెకు వీడ్కోలు చెబుతున్నారు. గుమ్మనూరు జయరాం పై వచ్చినన్ని ఆరోపణలు ఏ మంత్రిపైనా రాలేదు. చాలా తీవ్ర ఇబ్బందులున్నప్పటికీ ఆయన్ను మంత్రిగా పూర్తి కాలం కొనసాగించారు. మంత్రులను మార్చినప్పుడు కూడా జయరాం ను తప్పించలేదంటే కారణం వాల్మీకి వర్గం నుంచి మరో వ్యక్తి లేకపోవడమే. ఇప్పుడు తలారీ రంగయ్యను అసెంబ్లీకి తెచ్చి జయరాంను తప్పించేస్తున్నారు. డిప్యూటీ సీఎం నారాయణ స్వామిపై వ్యతిరేకత , సానుకూలత రెండూ లేవు. ఇప్పటి స్పీడ్ రాజకీయాలకు ఆయన పనికిరాదని పక్కన పెడుతున్నారు. పెడన నుంచి ఉన్న జోగి రమేష్ ది సొంత నియోజకవర్గం కాదు. ఆయనపై వ్యతిరేకత ఉన్నప్పటికీ వైసీపీ గాలిలో గెలుచుకొచ్చారు. ఇప్పుడు అక్కడ గెలిచే అవకాశం లేకపోవడంతో ఏలూరు ఎంపీగా వెళ్లమని చెబుతున్నారు. చాలా కాలం మంత్రిగా ఉన్న పినిపె విశ్వరూప్ పై కూడా వ్యతిరేకత ఉంది. కొనసీమ అల్లర్ల సమయంలో అది మరింత పెరిగింది. ఆయనకు ఉన్న ఆరోగ్య సమస్యల కారణంగా కూడా పక్కన పెట్టి.. ఆయన కుమారుడికి మరోచోట టికెట్ ఇవ్వాలనుకుంటున్నారు.వీళ్లు కాకుండా సీనియర్ మంత్రులు ధర్మాన, బొత్స, పెద్దిరెడ్డి, బుగ్గన వంటి వారి సీట్లపై ఏ ప్రభావం లేనప్పటికీ.. పార్టీ వ్యూహాత్మకంగా కొంతమందిని ఎంపీగా పోటీ చేయాలని చెబుతోంది.



లక్నో, డిసెంబర్ 13: హిందువులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అయోధ్య రామమందిర నిర్మాణం దాదాపు పూర్తయింది. వచ్చే నెలలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ కూడా జరగనుంది. రామమందిరానికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. మరో వెయ్యేళ్ల వరకూ మందిరానికి మరమ్మతులు అవసరం లేనంత పటిష్టంగా నిర్మాణం జరుపుతున్నారు. భూకంపాలను సైతం తట్టుకునే విధంగా ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నారు. 6.5 తీవ్రతలో భూకంపం సంభవించినా అయోధ్య మందిరానికి ఎలాంటి నష్టం వాటిల్లదు. యాభై అడుగుల లోతు నుంచి మందిర స్తంభాలను తవ్వి నిర్మాణం చేపట్టారు. భారీ రాళ్లు, సిమెంట్ తదితరాలను చేర్చి వెడల్పయిన స్తంభాలతో ఈ కట్టడాన్ని రూపొందించారు. పునాదిలో ఎక్కడా స్టీల్ కానీ ఇనుము కానీ వాడకపోవడం విశేషం. రామమందిర నిర్మాణాన్ని 2.7 ఎకరాల్లో చేపడుతున్నారు. 57,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో... 360 అడుగుల పొడుగు, 235 అడుగుల వెడల్పు, 161 అడుగుల ఎత్తుతో నిర్మాణం రూపుదిద్దుకొంటోంది. మూడంతస్తులలో జరుగుతున్న ఈ మహత్తర నిర్మాణానికి 1800 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనా. విరాళాల రూపంలో 2300 కోట్ల పైచిలుకు మొత్తం వసూలు కావడం గమనార్హం. వచ్చే ఏడాది జనవరి 22న సీతారాముల విగ్రహ ప్రతిష్ట జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు దేశంలోని చాలామంది సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరు కానున్నారు.

## చర్చనీయాంశంగా మారిన వేములవాడ మునిసిపల్ వైస్ చైర్మన్ రాజీనామా

**యదార్థవాది, వేములవాడ, 13 డిసెంబర్:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ సభ్యుల్లో ముసలం మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవం చూసిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆలోచన లో పడినట్టు సమాచారం. ఎన్నికల ఫలితాలు వెలువడడంతోనే మున్సిపల్ వైస్ చైర్మన్ మధు రాజేందర్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లలో ఉన్న అసంతృప్తి, అసమ్మతి బయటపడింది. ఎన్నికలలో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 28 వార్డు లో ఓటింగ్ సరళి పై వచ్చిన ఫలితాల ను సమీక్షించుకున్నసదరు నాయకులు తమ భుజాలను తుడుముకుంటున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన లక్ష్మీనరసింహారావు ఓటింగ్ సరళిపై సమీక్షించి అనంతరం జరిగిన పరిణామాలతో ఏకంగా మున్సిపల్ వైస్ చైర్మన్ తన పదవికి రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది.

## బస్సు ప్రయాణికులను కలిసిన మంత్రి పొన్నం

**యదార్థవాది, సిద్దిపేట, 13 డిసెంబర్:** సిద్దిపేట జిల్లా కేంద్రం లో మార్నింగ్ వాక్ చేసి నగర ప్రజల్ని కలిసిన అనంతరం బస్ స్టాండ్‌లో ప్రయాణికులను కలిసి ఉచిత ప్రయాణం పై మహిళలను అడిగి తెలుసుకున్న రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ గారు.. వారి తో పాటు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, నాయకులు తాదురి శ్రీనివాస్,పూజల హరికిషన్ తదితరులు ఉన్నారు.

## కిడ్నీ కష్టాలకు చరమగీతం

- పలాసలో రూ.72 కోట్లతో పరిశోధనా కేంద్రం సిద్ధం
- 14న ప్రారంభించనున్న సీఎం వైఎస్ జగన్
- వేలాది మంది బాధితులకు ఊరట




**యదార్థవాది, ఉద్దానం, 13 డిసెంబర్:** ఉద్దానంలో దశాబ్దాలుగా అంతు చిక్కని కిడ్నీ వ్యాధులతో ఇక్కట్లు పడుతున్న వేలాది మంది కష్టాలకు చరమగీతం పాడేలా పలాసలో కిడ్నీ పరిశోధనా కేంద్రం సిద్దమైంది. దీనికి డాక్టర్ వైయస్సార్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ప్రభుత్వం పేరు పెట్టింది. 200 పడకల సామర్థ్యంతో కిడ్నీ పరిశోధనా కేంద్రానికి అనుసంధానంగా ఉన్న ఈ ఆసుపత్రిని ఈనెల 14వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రారంభించనున్నారు. ఈ పరిశోధనా కేంద్రం ఉద్దానం ప్రజల్లో కోటి ఆశలను రేకెత్తిస్తోంది. రూ 53.24 కోట్ల నిర్మాణ వ్యయం, రూ.20 కోట్ల రూపాయల విలువైన యంత్ర పరికరాలు కలిపి రూ.74.24 కోట్లతో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సహకారంతో ఈ పరిశోధనా కేంద్రం స్థాపించారు.

## అప్పుల బాధతో దంపతుల ఆత్మహత్య

**యదార్థవాది, కైకలూరు, 13 డిసెంబర్:** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంముదినేపల్లి మండలం విశ్వనాద్రి పాలెం లో అప్పుల బాధ పడలేక భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్నారు. విశ్వనాద్రిపాలెం కు చెందిన పరసా నాగబాబు (30) పరసా అనూష (25). ఇద్దరికి వారికి 2015లో వివాహం అయింది. ఇద్దరు పిల్లలున్నారు. అప్పుల బాధ పడలేకఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. కైకలూరు రూరల్ సీఐకృష్ణ కుమార్ ముదినేపల్లి ఎస్సై వెంకట్ కుమార్ కేసును పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

# నెట్ ఫ్లిక్స్‌లో రానా నాయుడు రికార్డ్..!




నెట్ ఫ్లిక్స్ లో ఎన్నో సీరీస్ లు రిలీజ్ అవగా ఇండియా నుంచి నెట్ ఫ్లిక్స్ 400 లిస్ట్ లో ఒక్క రానా నాయుడు మాత్రమే ప్లేస్ దక్కించుకుంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ ఈ ఏడాది రిలీజ్ చేసిన టాప్ 400 వెబ్ కంటెంట్ లిస్ట్ లో ఇండియా నుంచి రానా నాయుడు చోటు సంపాదించింది. జనవరి నుంచి జూన్ వరకు నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అయిన టాప్ 400 వెబ్ కంటెంట్ ని ప్రకటించారు. అందులో రానా నాయుడు 336 వ స్థానాన్ని దక్కించుకుంది. రానా నాయుడు సీరీస్ 1 కోటి 64 లక్షల వ్యూయింగ్ అవర్స్ తో ఆ ప్లేస్ సాధించింది. నెట్ ఫ్లిక్స్ లో ఎన్నో సీరీస్ లు రిలీజ్ అవగా ఇండియా నుంచి నెట్ ఫ్లిక్స్ 400 లిస్ట్ లో ఒక్క రానా నాయుడు మాత్రమే ప్లేస్ దక్కించుకుంది.

రానా నాయుడు సీరీస్ లో విక్టరీ వెంకటేష్, రానా నటించారు. రానా నాయుడు వెబ్ సీరీస్ ను నెట్ ఫ్లిక్స్ నిర్మించగా సుపర్న్ వర్మ, కరణ్ అన్షుమాన్ సంయుక్తంగా డైరెక్ట్ చేశారు. వెంకటేష్ చేసిన మొదటి వెబ్ సీరీస్ ఇదే కాగా సీరీస్ లో వెంకటేష్ బోల్డ్ డైలాగ్స్ ఆయన ఫ్యాన్స్ ని కాస్త డిజప్పాయింట్ చేశాయి. అయితే నటుడంటే అన్ని పాత్రలు చేయాలి అందుకే రానా నాయుడు సీరీస్ ని వెంకటేష్ ఛాలెంజింగ్ గా తీసుకుని చేశారు. మొదట కాస్త విమర్శలు వచ్చినా రానా నాయుడు సీరీస్ సూపర్ సక్సెస్ అయ్యింది.

సౌత్ లో వెంకటేష్ కి ఉన్న క్లాస్ ఇమేజ్ వల్ల ఇక్కడ అంతగా చూడలేదు. అయితే తర్వాత కథని అర్థం చేసుకుని సౌత్ ఆడియన్స్ కూడా రానా నాయుడు చూశారు. ఇక నెట్ ఫ్లిక్స్ ప్రకటించిన ఈ లిస్ట్ లో టాప్ ప్లేస్ లో నిలిచింది అమెరికన్ థ్రిల్లర్ ది నైట్ ఏజెంట్ నిలిచింది. 812 మిలియన్ల గంటలతో ఈ సీరీరీస్ సెన్సేషనల్ హిట్ గా నిలిచింది. రానా నాయుడు సెకండ్ సీజన్ కూడా సిద్ధం చేస్తున్నారు. తను చేసిన మొదటి సీరీస్ బోల్డ్ గా ఉండటంపై వెంకటేష్ అన్ని జోనర్ లలో సినిమాలు చేయాలి. రానా నాయుడు కేవలం కొంతమంది ప్రేక్షకుల కోసమే చేసిన సీరీస్ అని అన్నారు. నెట్ ఫ్లిక్స్ టాప్ 400 లిస్ట్ లో రానా నాయుడు నిలిచింది కాబట్టి రానా నాయుడు 2 కి ఇది ప్లస్ అవుతుందని చెప్పొచ్చు.

# జాన్వీ కపూర్ చెల్లెలు డెబ్యూ ఇదే!



అతిలోక సుందరి శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ డెబ్యూ ఫిక్సైందా? 2024 లో అమ్మడు హీరోయిన్ గా పరిచయం కాబోతుందా? అంటే అవుననే తెలుస్తోంది. అతిలోక సుందరి శ్రీదేవి

చిన్న కుమార్తె ఖుషీ కపూర్ డెబ్యూ ఫిక్సైందా? 2024 లో అమ్మడు హీరోయిన్ గా పరిచయం కాబోతుందా? అంటే అవుననే తెలుస్తోంది. ఇటీవలే ది అర్చీస్ తో ఖుషీ కపూర్ లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో అమ్మడి రోల్ చిన్నదే. తెరపై కనిపించినంత సేపు నటిగా మంచి మార్కులు పడ్డాయి. కానీ తనతో పాటు ఇంకా బాలీవుడ్ నుంచి చాలా మంది స్టార్ కిడ్స్ ఉండటంతో ఖుషీ కది పర్ఫెక్ట్ లాంచింగ్ కాలేకపోయింది.

దీంతో ఖుషీ కపూర్ హీరోయిన్ గా కనిపించేది ఎప్పుడు అన్న అంశంగా ఆసక్తికరంగా మారింది. తాజాగా ఖుషీ అందుకు ఎక్కువ సమయం తీసుకోలేదని తెలిపోయింది. ది అర్చీస్ తో లాంచ్ అవుతూనే హీరోయిన్ గా ప్రాజెక్ట్ ని ఫైనల్ చేసుకుంది. అక్క జాన్వీ కపూర్ తరహాలోనే చెల్లెలు సైతం ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ధర్మ ప్రొడక్షన్స్ లోనే హీరోయిన్ గా పరిచయం కాబోతుంది. ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించడానికి కరణ్ జోహార్ ముందుకొచ్చారు.

ఇదే సినిమాతో బాలీవుడ్ హీరో సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ కూడా హీరోగా పరిచయం అవుతున్నాడు. ఆ యంగ్ హీరోకి జోడీగానే ఖుషీ కపూర్ ని కరణ్ ఫైనల్ చేసారు. శౌనా గౌతమ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇదొక రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్. ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్దమైంది. వచ్చే ఏడాది చిత్రీకరణ ప్రారంభించాలని నిర్మాణ సంస్థ ప్లాన్ చేస్తోంది. అందుకు తగ్గ ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొత్తానికి కరణ్ ఈ సారి ఇద్దరు వారసుల్ని ఈసారి వెండి తెరకు పరిచయడం విశేషంగానే భావించాలి. సైఫ్ అలీఖాన్ బాలీవుడ్ లో స్టార్ హీరోగా కొనసాగుతున్నారు. ఇప్పుడాయన వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని ఇబ్రహీం అలీఖాన్ మ్యాకప్ వేసుకుంటున్నాడు. శ్రీదేవి పెద్ద కుమార్తె జాన్వీ ఇప్పటికే హీరోయిన్ గా రాణిస్తోంది. ఇప్పుడు చెల్లెలు కూడా మ్యాకప్ వేసుకోవడంతో శ్రీదేవి కోరిక కూడా నెరవేరు తున్నట్లే. తండ్రిగా బోనీకపూర్ కుమార్తెల బాధ్యతల్ని అన్ని రకాలు గా పరిపూర్ణం చేస్తున్నారు.

# మహేష్ మాటతో అమ్మడి రేంజ్ ఎక్కడికో..



తాజాగా మహేష్ బాబు గుంటూరు కారం మూవీ నుంచి రిలీజ్ అయిన 'ఓ మై బేబీ' సాంగ్ ప్రోమో సినిమాలో శ్రీలీలా క్యారెక్టర్ పై మరింత హైప్ క్రియేట్ చేసింది. ప్రస్తుతం టాలీవుడ్ లో బిజీయస్ట్ హీరోయిన్ ఎవరంటే అందరూ చెప్పే పేరు శ్రీలీలా. ఇండస్ట్రీలో చాలా తక్కువ టైంలో ఫుల్ పాపులారిటీ తెచ్చుకుంది ఈ యంగ్ హీరోయిన్. ప్రజెంట్ టాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న శ్రీలీల ఈమధ్య రొటీన్ పాత్రలతో ఆడియన్స్ ని నిరాశ పరుస్తూ వస్తోంది. ఇప్పటివరకు శ్రీలీల నటించిన సినిమాలను పరిశీలిస్తే ఒక్క 'భగవంత్ కేసరి' తప్పితే మిగిలిన సినిమాలు అన్నిటిలోనూ గ్లామర్ పాత్రల్లో రొటీన్ గా కనిపించింది. ఆ సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశపరిచాయి. శ్రీలీల నటించిన స్కంద, ఆదికేశవ, ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాల్లో కేవలం ఓ టెంప్లేట్ క్యారెక్టర్, ఒక డాన్స్ నెంబర్, రెండు ఫారెన్ సాంగ్స్.. అంతే తప్పితే వీటిలో మరేం లేదు. దాంతో శ్రీలీలా క్యారెక్టర్ రొటీన్ అయిపోయిందని ఆడియన్స్ భావిస్తున్నారు.

ఇలాంటి సమయంలో గుంటూరు కారం మూవీలో శ్రీలీల కనిపించిన తీరుతో ఆమెకి మరింత మైలేజ్ వచ్చిందని చెప్పొచ్చు. ఇప్పటివరకు టాలీవుడ్ లో కమర్షియల్ సినిమాల్లో శ్రీలీల పోషించిన పాత్రలతో నిరాశ చెందిన ఫ్యాన్స్ తాజాగా మహేష్ బాబు గుంటూరు కారం మూవీ నుంచి రిలీజ్ అయిన 'ఓ మై బేబీ' సాంగ్ ప్రోమో సినిమాలో శ్రీలీలా క్యారెక్టర్ పై మరింత హైప్ క్రియేట్ చేసింది. ఈ ప్రోమోలో మహేష్ బాబు శ్రీలను 'అమ్ము' అని ముద్దుగా పిలిచి తనను తాను 'రావణ' గా పరిచయం చేసుకోవడం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ప్రోమోని బట్టి చూస్తే సినిమాలో శ్రీలీల పాత్రకి ఎంతో ఇంపార్టెన్స్ ఉందని అర్థమైంది. శ్రీలీల గత సినిమాల్లో చేసిన క్యారెక్టర్స్ కంటే గుంటూరు కారం లో ఆమె క్యారెక్టర్ విభిన్నంగా ఉండబోతుందని చెప్పొచ్చు. ఈ ప్రోమో చూసిన చాలామంది శ్రీలీలకి ఈ మూవీ మంచి మైలేజ్ ఇస్తుందని చెబుతున్నారు. శ్రీలీల కూడా తన ఆశలన్నీ మహేష్ సినిమా పైనే పెట్టుకుంది. గుంటూరు కారం తనను టాప్ ప్లేస్ లో ఉంచుతుందని శ్రీలీలా ఆశిస్తోంది. టాలీవుడ్ లో గతంలో చేసుకుంటే కొంతమంది హీరోయిన్స్ కెరీర్ స్టార్టింగ్ లో ఒకటి రెండు సినిమాలతోనే ఓవర్ నైట్ స్టార్ స్టేటస్ అందుకుని ఆ తర్వాత సక్సెస్ అవడంలో విఫలమయ్యారు. ఉదాహరణకు తాప్సీ, కృతి శెట్టి లాంటి హీరోయిన్స్ గతంలో ఇదే పేస్ చేశారు. దానివల్ల టాలీవుడ్ లో వీళ్ళ కెరియర్ ప్రమాదంలో పడుతుంది. ఇప్పుడు శ్రీలీల కూడా అదే స్టేజ్ లో ఉంది మరి. గుంటూరు కారంతో ఈ యంగ్ బ్యూటీ ఎలాంటి రిజల్ట్ ని అందుకుంటుందో చూడాలి.

# తమన్నా లో ఛేంజెస్ తట్టుకోలేకపోతున్న ఫ్యాన్స్!



మిల్కీబ్యూటీ తమన్నా కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. పెళ్లి చేసుకోకుండానే సొగసరి సెకెండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టేసి తగ్గేదేలే అంటుంది. మిల్కీబ్యూటీ తమన్నా కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. పెళ్లి చేసుకోకుండానే సొగసరి సెకెండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టేసి తగ్గేదేలే అంటుంది. ఐటం పాటలతో..గెస్ట్ రోల్స్ తో అదరగొ డుతుంది. ఏదైనా సినిమా నే కాదా? అందులో కనిపించనా లేదా? అన్న కోణంలో తమన్నా సినిమాలు చేసుకుంటూ వెళ్లిపోతుంది. ఈ క్రమంలో కెరీర్ లో ఎక్కడా గ్యాప్ లు కనిపించలేదు. ఇంకా చెప్పాలంటే మునుపటి కంటే ఇంకా బిజీ అయిందనిపిస్తుంది. హీరోయిన్ గా రాణించినంత కాలం కేవలం ఆతరహా పాత్రల్లోనే కనిపించింది. కానీ ఇప్పుడన్నీ రకాల పాత్రల్ని కలిపి చేసేస్తోంది. హీరోయిన్ ఛాన్స్ వస్తే హీరోయిన్ అయిపోతుంది. ఐటం గాళ్ ఛాన్స్ వస్తే నర్తకిగా మారిపోతుంది. ఆ రెండు గాక గెస్ట్ రోల్స్ వచ్చినా నాకేం అభ్యంతరం లేదంటూ దూసుకుపోతుంది. ఇలా వృత్తి పరంగా తమన్నా స్పీడ్ ఏ మాత్రం తగ్గలేదు.

అలాగే వ్యక్తిగత జీవితంలో ప్రేమ పాఠాల్లోనూ అంతే బిజీగా ఉంది. అలాగని ప్రొపెషనల్ కెరీర్ ని అశ్రద్ధ చేయలేదు. రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు సాగుతోంది. అయితే మిల్కీబ్యూటీ రూపంలో మాత్రం కొన్ని రకాల మార్పులు కొట్టొచ్చాయి. రూప లావణ్యంలో చాలా మార్పులు కనిపిస్తున్నాయి. తాజాగా అమ్మడు మరో కొత్త ఫోటోని షేర్ చేసింది. అందులో తమన్నా మెరుపులు ఏమాత్రం తగ్గలేదు. కానీ తమన్నాని తదేకంగా పరిశీలిస్తే మాత్రం బ్యూటీలో మార్పులు కనిపిస్తున్నాయి. ఇక తమన్నా భంగిమ మాత్రం వావ్ అనిపిస్తుంది. అమ్మడు ముస్తాబైన విధానం.. పెద్దాలకు అద్దిన ఎర్రటి లిప్ స్టిక్..యాక్సరసీస్ ప్రతీది తమన్నాని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. మిల్కీ అందానికి ఫ్యాన్స్ అంతా ఫిదా అవుతున్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.